కలెక్టర్‌ను కలిసిన సెంట్రల్ నోడల్ అధికారి

భూపాలపల్లి కలెక్టరేట్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి):భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మతో ఆస్పిరేషనల్ సెంట్రల్ నోడల్ అధికారి డాక్టర్ రమణ సమావేశమయ్యారు. కలెక్టరేట్‌లో శుక్రవారం కలెక్టర్ రాహుల్‌శర్మను కలిసిన డాక్టర్ రమణ ఈ నెల 18వ తేదీ నుంచి జిల్లాలోని పలిమెల, మహాముత్తారం ఆస్పిరేషనల్ బ్లాక్‌లో పర్యటించారు. అక్కడ అమలవుతున్న హెల్త్ ఇండికేటర్స్ నివేదికను కలెక్టర్‌కు సమర్పించారు. నివేదికపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ చర్యలు తీసుకోవడానికి అంగీకరించారు. కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, అడిషనల్ కలెక్టర్ అశోక్‌కుమార్, డీఎంహెచ్‌వో మధుసూదన్ పాల్గొన్నారు.

మిల్లర్లు మహా మాయగాళ్లు

వేలం వేసిన సీఎంఆర్ బియ్యాన్ని అమ్ముకున్న వైనం



- మిల్లర్ల వద్ద ఉన్న 2022-23 సీఎంఆర్ బియ్యానికి ఫిబ్రవరిలో వేలం
- 407.55 మెట్రిక్ టన్నుల బియ్యం మిల్లుల్లో మాయం
- వేలంలో దక్కించుకున్న బియ్యం కోసం కాంట్రాక్టర్ల ఒత్తిడి
- వేలం బియ్యం రికవరీకి అధికారుల ప్రయత్నాలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.407కోట్ల బియ్యం పక్కదారి

■ ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

వేలం వేసిన బియ్యాన్ని అమ్ముకున్న మిల్లర్ల బాగోతం ఇది. పైసా పెట్టుబడి లేకుండా సర్కారు బియ్యంతో కొందరు మిల్లర్లు అక్రమ వ్యాపారం చేస్తున్న వైనం ఇది. ఏళ్ల తరబడి కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్)ను ప్రభుత్వానికి అప్పగించకుండా దొంగాటడుతున్న మిల్లర్ల తీరు చర్చనీయాంశంగా మారుతుంది. కేసులు, విచారణలతోనే సివిల్ సప్లయీస్ అధికారులు కాలక్షేపం చేస్తున్నారే తప్ప, కఠినంగా వ్యవహరించటం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2022-23కు సంబంధించిన సీఎంఆర్ సుమారు 2.76లక్షల మెట్రిక్ టన్నులు మిల్లర్ల వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ బియ్యాన్ని గత ఫిబ్రవరి నెలలో పౌరసరఫరాల శాఖ అధికారులు వేలం వేశారు. వేలంలో దక్కించుకున్న కాంట్రాక్టర్లకు బియ్యాన్ని అప్పగించాల్సి ఉండగా, మిల్లులో నిల్వ ఉండాల్సిన బియ్యం మాయమయ్యాయి. అధికారుల కళ్లుగప్పి మిల్లర్లు 2022-23 పెండింగ్ సీఎంఆర్‌ను దారి తప్పించారు. సుమారు రూ.407.55కోట్ల విలువైన బియ్యాన్ని మిల్లర్లు దారితప్పించినట్లుగా సమాచారం. వేలంలో బియ్యం దక్కించుకున్న తమకు బియ్యం ఇవ్వాలని కాంట్రాక్టర్లు ఒత్తిడి తెస్తుండగా, మిల్లర్ల నుంచి బియ్యాన్ని రికవరీ చేయటం అధికారులకు తలనొప్పిగా మారింది.

2022-23 పెండింగ్ సీఎంఆర్ వేలం

కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను ప్రభుత్వానికి అప్పగించటంలో కొందరు మిల్లర్లు మీనమేషాలు లెక్కిస్తున్నారు. మిల్లర్లు క్వింటాల్ వడ్లకు 67కిలోల చొప్పున కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలి. వడ్లను మారాడించినందుకు ప్రభుత్వం మిల్లర్లకు చార్జీలు చెల్లిస్తుంది. అయితే నిర్ణీత సమయంలో మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి బియ్యాన్ని అప్పగించాల్సి ఉన్నప్పటికీ మిల్లర్లు లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయటం లేదు. సీఎంఆర్ గడువును ప్రభుత్వం పలుమార్లు పొడిగించిన ఫలితం లేకుండా పోతోంది. ఫలితంగా 2022-23, 2024-25కు సంబంధించిన సీఎంఆర్ లెక్కలు తేలటం లేదు. దీంతో ప్రభుత్వం గత ఏడాది సీఎంఆర్ పెండింగ్‌పై విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 45కు పైగా మిల్లులపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి 2022-23, 2024-25కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ బియ్యాన్ని గుర్తించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 20వ తేదీన పౌరసరఫరాలశాఖ అధ్వర్యంలో ఈ వేలం నిర్వహించారు. ఇందులో వరంగల్ జిల్లా నుంచి 75,090.13 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని వేలం నిర్వహించారు. అలాగే హనుమకొండ జిల్లాలో 49,280.45 మెట్రిక్ టన్నులు, మహబూబాబాద్ జిల్లాలో 60,471 మెట్రిక్ టన్నులు, జనగామ జిల్లాలో 46,686.046 మెట్రిక్ టన్నులు, భూపాలపల్లి జిల్లాలో 44,296మెట్రిక్ టన్నుల బియ్యాన్ని వేలంలో పెట్టారు. ములుగు జిల్లా మినహ మిగతా ఐదు జిల్లాల్లో 2,75,823.626మెట్రిక్ టన్నుల బియ్యం వేలం నిర్వహించారు. ఇంతా భారీ ఎత్తున రెండు, మూడేళ్లుగా మిల్లర్ల వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికి పౌరసరఫరాల శాఖ అధికారుల ఉదాసీనతే మిల్లర్ల అక్రమాలకు దారులు వేస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

వేలం బియ్యం మాయం

మిల్లర్ల బియ్యం దందా మరోసారి వెలుగులోకి వచ్చింది. ఎఫ్‌సీఐ, పౌరసరఫరాల శాఖ అధికారులతో కొందరు మిల్లర్లు దొంగాటాడుతున్నారు. పెండింగ్‌లో ఉన్న

(మిగతా 7లో..)

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- పాల్గొన్న కలెక్టర్ రాహుల్‌శర్మ



చిట్యాలలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్

చిట్యాల, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : భూపాలపల్లి నియోజకర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లిలో రూ. 5లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, మండల కేంద్రంలో రూ.64 లక్షలతో నిర్మించనున్న ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రం, రూ.3లక్షలతో నిర్మించనున్న సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం, జడల్‌పేట శివారుల బీష్మనగర్‌లో రూ.12లక్షలతో అంగన్‌వాడీ కేంద్రం, దూత్‌పల్లిలో రూ. 10లక్షల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం జీపీ సిబ్బంది, ఉపాధిహామీ కూలీని సన్మానించారు. ఇంకుడుగుంత, గేదెల షెడ్డు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్డీవో బాలకృష్ణ, పంచాయతీరాజ్ డీఈ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దార్ ఇమామ్ బాబా, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు మధువంశీకృష్ణ, తిరుపతిరెడ్డి, దొడ్డి కిష్టయ్య, దబ్బెట రమేష్, అనిల్, కొమురయ్య, అల్లకొండ కుమార్, శివకృష్ణ, బుర్ర లక్ష్మణ్, శ్రీనివాస్, గుమ్మడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జీపీ భవనం ప్రారంభం

టేకుమట్ల : గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వం లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణారావు అన్నారు. మండలంలోని మందలోరిపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే జీఎస్సార్ కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, నాయకులు కట్కూరి నర్సింహరెడ్డి, సంపత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంక్, ప్రాంతీయ వాణిజ్య కార్యాలయం-వరంగల్

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద చూపబడిన ఖాతాదారులు మా శాఖలలో తమ బంగారు ఆభరణముల హామీపై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినను అప్పులు చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది: 30.08.2025 మ॥ 3 గం॥ల నుండి 4 గం॥ల వరకు ఆయా శాఖలలో బహిరంగ వేలం వేయబడును.

శాఖ పేరు	ఖాతా నెంబరు	రుణ గ్రహీత పేరు మరియు చిరునామా
అకులవారి ఘన్‌పూర్	73222708098	శ్రీమతి పోలుదాసరి రాధ, 1471-5ఎ, ఎస్‌టి కాలనీ, తాడువాయి, వరంగల్
అకులవారి ఘన్‌పూర్	73222872183	శ్రీ అంకం హరీష్, అకులవారి ఘన్‌పూర్
అకులవారి ఘన్‌పూర్	73223423556	శ్రీ కోరగట్ల రాకేష్, షాపల్లె, ఏటూరు నాగారం
బలపాల్	73222144518	శ్రీ పలాసం సతీష్, 3-95, చిలుకోడు, డోర్నకల్
బలపాల్	79084403314	శ్రీమతి మూడ్ ప్రమీల, కంచర్లగూడెం తండా, కురవి,
బలపాల్	73233172905	శ్రీమతి తడకమల్ల ఉమా, 2-65/3, చిలుకోడు, డోర్నకల్
బలపాల్	73222755152	కుమారి గంటా దుర్గమ్మ, బలపాల, కురవి
బయ్యారం	73223353621	శ్రీ రాగం వీరేష్, కురవి
బయ్యారం	73223724654	శ్రీ రాగం వీరేష్, కురవి
భీమారం	79088485656	శ్రీమతి రేణుకుంట్ల ప్రియ, 55-2-215, ఆర్‌సిఎం చర్చ్, భీమారం
భీమారం	79088486637	శ్రీమతి రేణుకుంట్ల ప్రియ, 55-2-215, ఆర్‌సిఎం చర్చ్, భీమారం
భీమారం	79084493423	శ్రీ దుర్గం అశోక్, 1-34, చింతగట్టు, వరంగల్
భీమారం	73232039907	శ్రీ మహమ్మద్ అహ్మద్ పాషా, 53-1-25, ఎల్లాపూర్, హసన్‌పర్తి
భీమారం	73232040797	శ్రీ మహమ్మద్ అహ్మద్ పాషా, 53-1-25, ఎల్లాపూర్, హసన్‌పర్తి
భీమారం	73222776068	శ్రీ గొల్లపల్లి సారయ్య, ఇం.నెం.1-197, సదానంద కాలనీ, భీమారం
చెల్పూర్	73222449644	శ్రీమతి మారెల్ల పద్మ, 4-80, చెల్పూర్, ఘన్‌పూర్ మండలం
దామెర	73222551895	శ్రీ ఐతా శ్రీనివాస్, ఇంటి నంబర్ 11-27-30, వరంగల్
దామెర	73216472525	శ్రీమతి కాను శిల్ప, 22-8-13, క్యూఎస్.13, డాక్టర్స్ కాలనీ బాలాజీ నగర్, వరంగల్
దంతాలపల్లి	73222747822	శ్రీ అజ్మీరా లాల్‌సింగ్, సి-156, గోపతండ, పెదనాగారం
దంతాలపల్లి	73223112256	శ్రీ గాదిపల్లి కృష్ణ 2-45/ఎ, కోమటిపల్లె, కేసముద్రం
దంతాలపల్లి	73223148318	శ్రీ భుక్య భద్రు, ఇం.నెం.6-1, తారాసింగ్ తండా, నర్సింహులపేట
దంతాలపల్లి	73223163630	శ్రీమతి కంచెనపల్లి యేలేంద్ర, సి-69, వంతాద్పుల, నర్సింహులపేట
దంతాలపల్లి	73223265917	శ్రీ బదావత్ నవీన్, ఇం.నెం., ధన్‌సింగ్ తండా, రామన్నగూడెం
దంతాలపల్లి	73223470517	శ్రీ సెగ్గెమ్ లింగయ్య, 5-57, ఉప్పలగడ్డ, పెద్దముప్పారం
దంతాలపల్లి	73223617972	శ్రీమతి సయ్యద్ రఫియా, 4-68, దాట్ల, మెయిన్ రోడ్, నర్సింహులపేట
దంతాలపల్లి	73223646460	శ్రీమతి పాండవుల మాధవి, వంతాద్పుల, నర్సింహులపేట
దంతాలపల్లి	73223646674	శ్రీమతి పాండవుల మాధవి, వంతాద్పుల, నర్సింహులపేట
దంతాలపల్లి	73223702890	శ్రీమతి భాషబోయిన లక్ష్మమ్మ, ఇం.నెం.2-148, బొనకొండ, వేములపల్లి
దంతాలపల్లి	73223708371	శ్రీ వాంకుడోతు నామ, సి-14, పెద్దనాగారం, నర్సింహులపేట
దంతాలపల్లి	73223762758	శ్రీ జక్కుల శ్రీను, బీరిశెట్టిగూడెం, నర్సింహులపేట, సి 129 (1)
దంతాలపల్లి	73223819286	శ్రీమతి పెంద్ర వెంకటమ్మ, 5-104-1, మెయిన్ రోడ్, నర్సింహులపేట
దంతాలపల్లి	73223828213	శ్రీ బానోతు సోమల, సి 14, వంతాద్పుల, వంతాద్పుల
డోర్నకల్	73223684905	శ్రీమతి చింతకాయల లింగమ్మ, 6-36, తోడెళ్లగూడెం, డోర్నకల్
డోర్నకల్	73223942323	శ్రీ నల్లబెల్లి హరీష్, 1-28, యాదవ నగర్, తహసీల్దార్ బంజారా
ఎల్లంద	73221644806	శ్రీమతి బానోత్ నీలా, ఎస్ఎస్ తండా, డిసి తాండా
గార్ల	73222644475	శ్రీ బానోత్ వీరన్న, 6-48, ముత్తి తండా, పోచారం, గార్ల
గార్ల	79088744599	శ్రీ బానోత్ రమేష్, 2-188, బర్లగూడెం, పాన్నేకల్
గార్ల	73223530680	శ్రీ బానోత్ వీరన్న గార్ల
గార్ల	73222733863	శ్రీ సోమబోయిన నాగేశ్వరరావు, ముల్కనూర్, 1-110
గవిచెర్ల	79089027149	శ్రీమతి సరిత కుమారి, గవిచెర్ల, సంగెం, వరంగల్
గూడూరు	73222173718	శ్రీ పాడుగు రామారావు, ఇం.నెం.1-53, కర్లాయి, కొత్తగూడ, వరంగల్
గూడూరు	73223054575	శ్రీ దీకొండ ఉమా, 2-33, సీతానగర్, గూడూరు
హనమకొండ	79087910343	శ్రీమతి రమ్య చౌహాన్, ఇం.నెం.1-9-1234, నంది హిల్స్, హంటర్ రోడ్, హన్మకొండ
హనమకొండ	79088209652	శ్రీ చద్ది సీతారాం రెడ్డి, 2-10-309/1/4, వడ్డేపల్లి, హన్మకొండ
హసన్‌పర్తి	79087530995	శ్రీ కాల్వ అంజయ్య, ఇం.నెం.1-7 1, యాదవ నగర్, హసన్‌పర్తి
హసన్‌పర్తి	79087829383	శ్రీమతి కాల్వ యశోద, ఇంటి నంబర్ 1-4/3, హసన్‌పర్తి
హసన్‌పర్తి	73223109184	శ్రీ దండుగూడెం శ్రీనివాస్ 4-40, వి హసన్‌పర్తి, వరంగల్
హసన్‌పర్తి	73223712026	శ్రీమతి సమత ఇందూరి, 27-4-59, గాంధీ నగర్, హసన్‌పర్తి
హసన్‌పర్తి	73223739412	శ్రీమతి గొడిశాల మమత 11-83, ఇందిరా కాలనీ, హసన్‌పర్తి
హంటర్ రోడ్	79084399883	శ్రీ గోకా రమేష్, 23-6-59-29, కొత్త శాయంపేట, హన్మకొండ
హంటర్ రోడ్	79084845309	శ్రీ సూరం విజయ్, ఇం.నెం.16-4-873-1, శివనగర్, వరంగల్
హంటర్ రోడ్	79088356562	శ్రీమతి తాదుగుల అనూష, 23-4-91, హంటర్ రోడ్, కొత్త శాయంపేట, హన్మకొండ
హంటర్ రోడ్	79088421205	శ్రీమతి గుజ్జ దివ్య, 117 అశోక్ నగర్, వర్ధన్నపేట
హంటర్ రోడ్	79088422425	శ్రీమతి గుజ్జ దివ్య, 117, అశోక్ నగర్, వర్ధన్నపేట
జులైవాడ	79093151738	శ్రీమతి మహ్మద్ జనాబీ, 1-7-267, ప్రగతి నగర్, సుబేదారి, హన్మకొండ
జులైవాడ	79086141605	మిస్టర్ పిండి విట్టల్, 1-9-764, రెవెన్యూ కాలనీ, జులైవాడ, హన్మకొండ
జులైవాడ	79086142315	మిస్టర్ పిండి విట్టల్ 1-9-764, రెవెన్యూ కాలనీ, జులైవాడ, హన్మకొండ
జులైవాడ	79088332904	శ్రీ షేక్ రహీమ్ 18-400, కార్ల్‌మార్క్స్ కాలనీ, భూపాలపల్లి, వరంగల్
కాశీబుగ్గ	73223013957	శ్రీమతి జకీరా సుల్తానా, 11-23-2003/1, ఎలిటి నగర్ జియా మస్జిద్ ఎదురుగా, వరంగల్
కాజీపేట	73222624639	శ్రీ బైరపాక శివాన్, 3-36, ధర్మాపురం, వరంగల్
కేసముద్రం	79093767814	శ్రీ మహమ్మద్ సర్వార్ ఖాన్, ఇం.నెం.1-206, కిష్టాపురం, కేసముద్రం
కేసముద్రం	79086313326	శ్రీ రాము జాటోత్, 2-128/6, దుబ్బా తండా, మహమూద్‌పట్నం
కేసముద్రం	79087619241	శ్రీ సునావత్ లక్ష్మణ్, 5-64, భవానీగడ్డ తండా, కాట్రపల్లె
కేసముద్రం	79088483705	శ్రీమతి మరగని సవిత, ఇం.నెం.4-251, కేసముద్రం
కొరివి	79088137164	శ్రీమతి అమెద లలిత, 1-45, కురవి
కొరివి	73223854550	శ్రీ నిమ్మశెట్టి మహేశ్, 1-8, కురవి
కొత్తపల్లి గోరి	73221873030	మిస్టర్ అబ్దుల్ సలాం ఎండి, 2-147-1, గంగిరేనిగూడెం, శాయంపేట, హెచ్ఎన్‌కె
కుమార్ పల్లి	73221764848	శ్రీ సిర్రోజు శ్రీనివాస్, ఇం.నెం.3-4-743-4ఎ, గణేష్ నగర్, కొత్త రాయపుర, హన్మకొండ
కుమార్ పల్లి	73222331857	శ్రీ సిర్రోజు శ్రీనివాస్, ఇం.నెం.3-4-743-4ఎ, గణేష్ నగర్, కొత్త రాయపుర, హన్మకొండ
కుమార్ పల్లి	73224169653	శ్రీ సిర్రోజు శ్రీనివాస్, ఇం.నెం.3-4-743-4ఎ, గణేష్ నగర్, కొత్త రాయపుర, హన్మకొండ
కుమార్ పల్లి	73223089326	శ్రీ బిజ్జిలి మోహన్ రావు, 1-9-1512, హంటర్ రోడ్, హెచ్ఎన్‌కె
కుమార్ పల్లి	73223457315	శ్రీమతి సుకుర్తి ఆశా, 11-93, తొర్రూర్, వెలికట్టె
మాచాపూర్	73222794703	శ్రీ మడతా శ్రీనివాస్, ఇం.నెం.5-8, మొండ్రాయి, సంగెం
మాచాపూర్	73222795661	శ్రీ మడతా శ్రీనివాస్, ఇం.నెం.5-8, మొండ్రాయి, సంగెం
మడికొండ, ఖాజీపేట	79088948275	మిస్టర్ కుసుసోత్ రమేష్ 4-04, లక్ష్మక్కపల్లి, వరంగల్
మహబూబాబాద్ II	73222877997	శ్రీ దుంగ్రోతు చిన్నబాబు, కురవి, గుండ్రాతి మడుగు
మహబూబాబాద్ II	73223111467	శ్రీ బదవత్ సురేష్, బర్యా తండా, ఏదులపూసపల్లె
మహబూబాబాద్ II	73223134881	శ్రీ భూక్యా కస్నా, 2-47/1, మహబూబాబాద్
మహబూబాబాద్ II	73223192481	శ్రీమతి పద్మ బానోత్, గడ్డిగూడెంతండా
మహబూబాబాద్ II	73223371639	శ్రీమతి దానరి లచ్చమ్మ లక్ష్మి, 2-32-11-3డి, కొత్త రెడ్యాల
మహబూబాబాద్ II	73223400367	శ్రీ మేడబోయిన భరత్ రాజు, ఇం.నెం.4, టేకులగూడెం, రెడ్యాల
మహబూబాబాద్ II	73223407873	కుమారి అముదాల యశ్విత, ఇంటి నంబర్ 5-3-44, కొత్తగూడెం
మహబూబాబాద్ II	73223408094	కుమారి అముదాల యశ్విత, ఇంటి నంబర్ 5-3-44, కొత్తగూడెం
మహబూబాబాద్ II	73223413195	శ్రీ భుక్యా లక్ష్మణ్, జమాండ్లపల్లె
మహబూబాబాద్ II	73223420678	శ్రీమతి శోకల సావిత్రి, 5-3-55/50, నర్సంపేట రోడ్, మహబూబాబాద్
మహబూబాబాద్ II	73223445945	కుమారి అముదాల యశ్విత, ఇంటి నంబర్ 5-3-44, కొత్తగూడెం
మహబూబాబాద్ II	73223549670	శ్రీ బానోతు సుక్య, 016, ఉత్తర తండా వేమునూరు
మహబూబాబాద్ II	73223550674	శ్రీ బానోతు సుక్య, 016, ఉత్తర తండా వేమునూరు
మహబూబాబాద్ II	73223551792	మిస్టర్ ఉప్పుల అశోక్, 3-75, గౌరారం
మహబూబాబాద్ II	73223664230	శ్రీమతి చంద్రకళా పాశం, రెడ్యాల
మహబూబాబాద్ II	73223668610	శ్రీ నాగెల్లి రామచంద్రయ్య, 2-88, గూడూరు
మహబూబాబాద్ II	73223707548	శ్రీ వాంకుడోతు లింగ్యా, బోడగుట్ట తండా, జమాండ్లపల్లె
మహబూబాబాద్ II	73223771092	శ్రీ బోడ వీరన్న, వీరంతండా, చెంగావురం
మహబూబాబాద్ II	73223771343	శ్రీ బోడ వీరన్న, వీరంతండా, చెంగావురం
మహబూబాబాద్ II	73223836700	శ్రీ వేల్పుల వెంకటేశ్వర్లు, కంపల్లి, కురవి
మహబూబాబాద్ II	73223878809	శ్రీ వగదాల శ్రీను, 1-149, గూడూరు, బొద్దుగొండ, మహబూబాబాద్
మహబూబాబాద్	73222361338	శ్రీ మాలోతు శోభన్‌బాబు, సి-040, ఉల్లేపల్లె, వరంగల్
మహబూబాబాద్	73222013584	శ్రీమతి బొంత విజయ, ఇం.నెం.1-125/4, మల్లియాల్, వరంగల్
మహబూబాబాద్	73227121685	శ్రీమతి బొంత విజయ, ఇం.నెం.1-125/4, మల్లియాల్, వరంగల్
మహబూబాబాద్	73222313226	శ్రీ శేరి వీరన్న, ఇం.నెం.1-47, కంబాలపల్లె, మహబూబాబాద్
మహబూబాబాద్	73222024303	శ్రీ పల్లపు మహేష్ గుండంరాజుపల్లె, వరంగల్
మహబూబాబాద్	73222525071	శ్రీ సురుగు ఐలయ్య, 3-103/1, విఎస్ లక్ష్మీ పురం, మహబూబాబాద్
మహబూబాబాద్	73222534449	శ్రీమతి పాశం రమాదేవి, 6-1-118/2/1, భగత్‌సింగ్ నగర్, మహబూబాబాద్
మహబూబాబాద్	73222534904	శ్రీమతి పాశం రమాదేవి, 6-1-118/2/1, భగత్‌సింగ్ నగర్, మహబూబాబాద్
మహబూబాబాద్	73222576693	శ్రీమతి దుండి యాకమ్మ, ఇం.నెం. సి-90, పగిడిపల్లి, చిన్నగూడూరు, మహబూబాబాద్
మహబూబాబాద్	73222599010	శ్రీమతి మహ్మద్ గౌసియా బేగం, ఇం.నెం.2-26, కంబాలపల్లి, మహబూబాబాద్, వరంగల్
మహబూబాబాద్	73222604792	శ్రీ మోటుకూరి నరసింహా చారి, 3-1-88, మహబూబాబాద్, వరంగల్
మహబూబాబాద్	79083631557	శ్రీమతి పుట్టకందం విజయ లక్ష్మి, ఇం.నెం.5-5-1, కంకర బోర్డ్ కాలనీ, మహబూబాబాద్
మహబూబాబాద్	73222679699	శ్రీమతి బోడ శ్రావణి, సుందరయ్య నగర్, గుమ్ముడూరు
మహబూబాబాద్	73222708815	శ్రీ బలబోయిన వెంకన్న, రెడ్యాల, మహబూబాబాద్
మహబూబాబాద్	73222710245	శ్రీమతి వంకుడోత్ శోభ, 1-191, బుద్రం తండా, గార్ల
మహబూబాబాద్	73222759407	శ్రీమతి బానోతు నిర్మల, 1-6-230/6/88, మహబూబాబాద్
మహబూబాబాద్	73222769823	శ్రీమతి మేరుగు ఎల్లమ్మ, 107, రెడ్యాల
మల్లంపల్లి	73222553086	శ్రీమతి ల్యాదా రమాదేవి, 3-66, మల్లంపల్లి
మల్లంపల్లి	73221807545	కుమారి సోంబోయిన సౌజన్య, ఇం.నెం.3-32, కొడిశెలకుంట వి, ములుగు
మల్లంపల్లి	73221819674	శ్రీ సురపు ప్రేమ్ కుమార్, 1-232, ములుగు, మల్లంపల్లి, వరంగల్
మల్లంపల్లి	73222968794	శ్రీమతి బాటుకూరి పద్మ, 2-46, ఎండి గౌస్‌పల్లి, ములుగు
మల్లంపల్లి	73222996404	శ్రీ తోటకూరి శ్రీకాంత్, 3-98, మల్లంపల్లి
మల్లంపల్లి	73223779829	శ్రీమతి తుమ్మ ఉమాశ్రీ, 1-3-424-ఎ, బంజారా హిల్స్, భువనగిరి
మల్లూరు	73221016064	శ్రీ లావుద్యా ఉమేష్, 6-399, కమలాపురం, వరంగల్
మందపల్లి	73230775905	శ్రీమతి ఇల్లందుల భాగ్యలక్ష్మి, అడవి రంగాపూర్, మందపల్లి
మందపల్లి	79094899385	శ్రీమతి ఇల్లందుల భాగ్యలక్ష్మి, అడవి రంగాపూర్, మందపల్లి
మందపల్లి	79084190519	శ్రీమతి తుత్తూరు కనకలక్ష్మి, ఇ.నెం.2-98,, చిన్న గిరిజాల, వరంగల్
మందపల్లి	73222805058	శ్రీ మట్ట కుమార స్వామి 1-59/2, నాచినపల్లి
మందపల్లి	73223626680	శ్రీమతి కొమ్ముల శారద, 5-12, తొగర్రాయి
మందపల్లి	73232962053	శ్రీమతి బుడిమె శ్రీనివాస్, అడవి రంగాపూర్
మరిపెడ	73222345011	శ్రీ భుక్యా సుమన్, 1-36, గిరిపురం, వరంగల్
మరిపెడ	73222345102	శ్రీ భుక్యా సుమన్, 1-36, గిరిపురం, వరంగల్
మరిపెడ	73222241181	శ్రీ గుండెపూడి రామాచారి, సి/67, దానంచెర్ల, మరిపెడ
మరిపెడ	73222355416	శ్రీమతి గుగులోతు లక్ష్మి, ధానంచెర్ల, మహబూబాబాద్
మరిపెడ	79088182946	శ్రీమతి పత్తిపాక హేమలత, సి-129, ధనంచెర్ల, మరిపెడ
మరిపెడ	79088473264	మిస్టర్ కాసిరెడ్డి సుధాకర్ రెడ్డి సి 129, ధానంచెర్ల, మరిపెడ
మరిపెడ	73212386106	శ్రీ రంగినేని వేణు, ఇం.నెం.2-35, చిల్లంచెర్ల, మరిపెడ
మరిపెడ	73221340080	శ్రీ భుక్యా లింగం, 5-1-60-1, సేవా నగర్, మరిపెడ
మరిపెడ	73222682669	శ్రీ కెలోత్ పస్రామ్, తండ్రి వెంకట్రామ్, లోక్యతండా, మరిపెడ
మరిపెడ	73222750120	శ్రీ బయ్యా వెంకన్న, తాళ్లపూకల్, మరిపెడ
మరిపెడ	73223043653	శ్రీ వీరోజు సురేందర్ చారీ, 6-5, రాజోలు, కురవి
మరిపెడ	73223097983	శ్రీ పోలోజు సోమయ్య, మరిపెడ, సి-43, చిల్లంచెర్ల, మరిపెడ
మరిపెడ	73223175895	శ్రీ పరిషబోయిన స్వామి, సి-65, గిరిపురం, మరిపెడ,
మరిపెడ	73223282149	కుమారి శివరాత్రి సుభద్ర, 2-68, రాంపురం, మరిపెడ
మరిపెడ	73223387800	శ్రీమతి నేనావత్ బిక్కి, తానెంచర్ల గ్రామం
మరిపెడ	73223714410	శ్రీమతి అకుల నాగమణి, 1-53, తాళ్లూకల్
మరిపెడ	73231969220	శ్రీమతి బానోతు సంతోష, 1-17, పూనల తండా, గిరిపురం, మరిపెడ
నన్నదూరు	73223151295	శ్రీ నూర సంపత్, 2-73-1, నన్నూర్
నన్నదూరు	73223378012	శ్రీ మాలోతు సురేందర్, ఇం.నెం.8-72, పన్యా నాయక్ తండా, వొరివీరాల
నెక్కొండ	79088814897	శ్రీమతి దగ్గు గౌతమి, రెడ్లవాడ, నెక్కొండ
నెక్కొండ	73222761336	శ్రీ బానోతు రమేష్, 2-9, రెడ్లవాడ, నెక్కొండ
పరకాల	79087979178	శ్రీ మామిడాల రాజేందర్, ఇం.నెం.4-59, చెర్లపల్లి, చెర్లపల్లి
రాయపర్తి	73230657483	శ్రీమతి పెద్దగోని రేణుక, 1-62, వొరివీరాల
రంగ సాయిపేట	79088372073	కుమారి కామ నందిని, 20-3-25, ఫోర్ట్ వరంగల్, వరంగల్
రేగొండ	73229489421	శ్రీ కొనరి శ్రీనివాస్, ఇం.నెం.1-38/2, లింగాల, రేగొండ
టేకుమట్ల	73221821730	శ్రీమతి మారపెల్లి స్పంద, గరిమెళ్లపల్లి
టేకుమట్ల	73224077603	శ్రీమతి రజిత బోయిని, 2-8, వెలిసల, టేకుమట్ల
టేకుమట్ల	79095214096	శ్రీమతి రజిత బోయిని, 2-8, వెలిసల, టేకుమట్ల
వెంకటపూర్	79087947986	శ్రీమతి వంబిడి అనూష, 4-3, వెలమవాద, వెంకటాపూర్, వరంగల్
వెంకటపూర్	79087970732	శ్రీమతి కథేర సువర్ణ, 7-25, చర్లవాద, వెంకటాపూర్, వరంగల్
వెంకటపూర్	79088586982	శ్రీ చిటికేశి చంద్రశేఖర్, 3-21, రాజేశ్వరపల్లి, వెంకటాపూర్, ములుగు
వెంకటాపురం	73223002162	శ్రీమతి కోర్సా రమాదేవి, 3-40, బోధాపురం, వెంకటాపురం
వెంకటాపురం	73223384128	శ్రీమతి శ్యామల చిలకమ్మ, 12-2, లక్ష్మీనగరం, వెంకటాపురం
వెంకటాపురం	73223559509	శ్రీ ఇర్సా రామారావు, ఇప్పగూడెం జెడ్, వెంకటాపురం
వజీడ్ నగరం	73223380724	శ్రీ బొల్లె రామకృష్ణ, దూలపురం జి, వజీడ్
యాదవ్ నగర్	73231946225	శ్రీమతి తిరునహరి అరుణ, ఇం.నెం.4-6-117, రెడ్డి కాలనీ, హన్మకొండ
యాదవ్ నగర్	79088033970	శ్రీమతి వెంతుకూరి శ్రీలత, ఇం.నెం.3-14-409, దుర్గా కాలనీ, హన్మకొండ
యాదవ్ నగర్	79088216025	శ్రీ కాశ్రోజు కృష్ణ మూర్తి, ఇం.నెం.3-14-67-2, యాదవనగర్, హన్మకొండ
యాదవ్ నగర్	79088216706	శ్రీ కాశ్రోజు కృష్ణ మూర్తి, ఇం.నెం.3-14-67-2, యాదవనగర్, హన్మకొండ
యాదవ్ నగర్	73222704048	శ్రీమతి సోమ రామ, 3-9-163, రెడ్డి కాలనీ, హన్మకొండ

షరతులు: 1) ఖాతాదారుల్లో ఎవరైనా బ్యాంకు వారి నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల నోటీసు తిరిగి వచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 2) ఖాతాదారులు ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనది భావించవలెను. 3) తాకట్టుదారు ఇదే చివరి నోటీసుగా భావించి బకాయిలు చెల్లించగలరు, తదుపరి ఆక్షేపణలు అంగీకరించబడవు. 4) వేలం నందు పాల్గొనదలచినవారు PAN కాపీతో EMD క్రింద రూ.10,000/-లు తేది: 30.08.2025 ఉ॥ 10 గం॥ల నుండి 11:30 ని॥లలోపు పైన తెలిపిన ఆయా శాఖలలో చెల్లించి వేలంలో పాల్గొనగలరు. 5) హెచ్చు పాటదారులు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 6) ఎటువంటి కారణం లేకుండా వేలం రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు బ్యాంకు వారికి అధికారము కలదు. 7) వివరములకు శాఖాధిపతిని బ్యాంకు పని వేళలలో సంప్రదించగలరు.

తేది: 22.08.2025 సం/- రీజినల్ మేనేజర్

నాణ్యమైన విద్య అందించడంలో రాజీపడొద్దు

ములుగు కలెక్టర్ దివాకర టీఎస్



మంగపేట హైస్కూల్‌లో తరగతి గదులను పరిశీలించడానికి వెళ్తున్న కలెక్టర్

మంగపేట, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు రాజీ పడొద్దని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం మంగపేట మండల కేంద్రంలో ఆకస్మికంగా పర్యటించారు. ముందుగా స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంటలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వంటలు బాగున్నాయా? వారంలో మెనూ ప్రకారం తిండి పెడుతున్నారా? అడిగి తెలుసుకున్నారు.

ఆఫీస్‌రూమ్‌కు వెళ్లి హాజరు పట్టికను పరిశీలించగా ప్రధానోపాధ్యాయుడు వెంకటస్వామి లీవ్‌లెటర్ పెట్టకుండా విధులకు గైర్హాజరు కావడంతో స్థానిక ఎంఈవో మేనకను అడిగారు. సెలవులో ఉన్నాడని సమాధానం చెప్పడంతో విద్యార్థులను పిలిపించుకొని చదువుపై ఆరా తీశారు. తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు సరిగ్గా చదవురాక పోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంలో మరోసారి వస్తానని ఇదేవిధంగా ఉంటే చర్యలు ఉంటాయని హెచ్చరించారు అనంతరం మంగపేట పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసి రోగుల తీరును పరిశీలించారు. వైద్యాధికారిని స్వప్నీతను ఆసుపత్రి తీరును సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. కొందరు ఆసుపత్రిలో మందులు లేవని చెప్పగా కలెక్టర్ వైద్యాధికారిని అడుగగా మందుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఆస్పత్రి పరిసరాలు పరిశీలించారు. ఈ పర్యటనలో స్థానిక తహసీల్దార్ తోట రవీందర్, ఎంపీవో పాదిల శ్రీనివాస్, ఎంఈవో పొదెం మేనక, ఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

KAKATIYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
WARANGAL-506015
(An Autonomous Institute under Kakatiya University, Warangal)
KITSW
NIRF 2024 Rank Band: 201-300; NAAC-'A' Graded Institute; ISO 9001:2015
Ph No. 7382564888, 9392055211 website: www.kitsw.ac.in

CATEGORY-B SPOT ADMISSIONS
for cancellation seats
FIRST YEAR B.TECH.

Few seats are available in IT, CSE(IoT), CSE(Networks), ECI, ME & CE
CONTACT FOR ADMISSIONS: 9866111404
Date: 22.08.2025 Sd/- CHAIRMAN



లక్షపత్రి పూజలో పాల్గొన్న మహిళా భక్తులు, లక్షపూలతో అమ్మవారికి పూజ

కాళేశ్వరంలో లక్షపత్రిపూజ

- పోటెత్తిన భక్తజనం
- చివరి శ్రావణమాసం రోజు ప్రత్యేక పూజలు

మహదేవపూర్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్ మండలం పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయంలో ఆఖరి శ్రావణమాసం శుక్రవారం ముగింపు సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో లక్ష పుష్పార్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం సామూహిక లలిత సహస్రనామ పారాయణంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు పెద్దలు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారి కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. ఆలయ అధికారులు మహేష్, సిబ్బంది అన్ని ఏర్పాట్లను చేశారు.

తగ్గిన ఆదాయం..

గత ఏడాది శ్రావణమాసంలో నెలరోజుల పాటు లక్షపత్రి పూజలు, కుంకుమాభిషేకాలు, లడ్డూ ప్రసాదం అమ్మకాలకు గాను 1 కోటి 8 లక్షల 44వేల ఆదాయం రాగా ఈ సారి 1 కోటి 4 లక్షల 99 వేలు వచ్చినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సారి సరస్వతీ పుష్కరాలకే పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని వెళ్లారు. ఈ క్రమంలో ఈ సంవత్సరం ఆదాయం తగ్గినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

Walk-In-Interview
ఆంధ్రజ్యోతి



ఆంధ్రజ్యోతి దినపత్రికలో అడ్వర్టైజ్‌మెంట్ విభాగంలో **వరంగల్ యూనిట్‌పరిధిలో** పనిచేయుటకు అనుభవము, అర్హత గల ఉత్సాహవంతులైన యువకులు కావలెను. **పత్రికారంగంలో అనుభవంగల వారికి ప్రాధాన్యత.**

అర్హత : ఇంటర్ / డిగ్రీ వయస్సు : 20-30 సం॥ల లోపు

ఆసక్తిగల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో ది. 23-08-2025 ఉ॥ 10:30 గంటల నుండి మ॥1:30 గంటల వరకు ఈ క్రింది అడ్రసు నందు సంప్రదించగలరు.

ఆంధ్రజ్యోతి కార్యాలయం
Address : Andhra Jyothi Buildings, Sy.No.1054, Madikonda, Hanumakonda -506 142.
Contact : 9985411172

మసివాగులో గల్లంతైన వృద్ధుడి మృతి



సోమ్లా (ఫైల్)

బయ్యారం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు మసివాగులో గల్లంతైన వృద్ధుడు మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం నారాయణపురం గ్రామపంచాయతీ రామచంద్రాపురంలో శుక్రవారం వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గుగులోత్ సోమ్లా కూలీల కోసమని సమీప మేడికుంట గ్రామానికి గురువారం ఇంటి నుంచి బయలు దేరాడు. ఈ క్రమంలోనే మార్గమధ్యలోని మసివాగు దాటుతుండగా సోమ్లా గల్లంతయ్యా డు. కూలీల కోసమని వెళ్లిన సోమ్లా రాత్రి పొద్దుపోయే వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు సమీప ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఆయన ఆచూకీ లభ్యం కాలేదు. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం మరల వెతుకుతుండగా మసివాగులో మృతదేహం ఓ చోట చిక్కుకొని కనిపించినట్లు స్థానికులు తెలిపారు. సోమ్లాకు భార్య బుజ్జి, ఇరువురు కుమారులు, కుమార్తె ఉన్నారు.

అప్పులు చేసి ఉడాయించిన వ్యాపారి

ఆన్‌లైన్ గేమ్‌లు.. వ్యాపారంలో నష్టాలు

జనగామ పోలీసు స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు

జనగామ రూరల్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): జనగామ జిల్లా కేంద్రంలోని ఓ వ్యాపారి ఆన్‌లైన్ గేమ్‌లు, వ్యాపారంలో నష్టాల కారణంగా ఓ వ్యాపారి అప్పుల పాలై ఉడాయించిన ఘటన విదితమే.. బాధితుల కథనం ప్రకారం జనగామలోని సూర్యాపేట రోడ్డులో చిల్లర కాంటా వ్యాపారం నిర్వహించే ఓ వ్యాపారి ఆన్‌లైన్ రమ్మీ ఆటకు అలవాటు పడ్డాడు. అప్పులు తెచ్చి మరీ ఆన్‌లైన్ గేమ్స్ ఆడేవాడని తెలుస్తోంది. దీనికి తోడు తాను నిర్వహించే వ్యాపారంలోనూ తీవ్రంగా నష్టం రావడంతో అప్పులు కుప్పలు తెప్పలుగా మారాయని సమాచారం. సుమారు రూ.కోటికి పైగా అప్పులు కావడంతో సోమవారం రాత్రికి రాత్రే ఉడాయించాడు. వ్యాపారి ఉడాయించిన విషయం తెలియడంతో అప్పులు ఇచ్చిన వారు లబో దిబోమంటూ మొత్తుకుంటున్నారు. శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని గ్రీన్ మార్కెట్ సమీపంలోని నివాసముంటున్న నీల వెంకటేశ్వర్ల రావు అనే వ్యక్తి సదురు వ్యాపారికి రూ.1.96లక్షలు అప్పు ఇవ్వడం జరిగిందని, ఖాళీ చెక్కు లపై సంతకాలు చేసి ఇచ్చారు. వ్యాపారిపై బాధితులు జనగామ పోలీసులు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై భరత్ తెలిపారు.

కారు ఢీకొని బెస్త కార్మికుడి మృతి

గార్ల, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రం సమీపంలోని తీర్లాపురంలో కారు, ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టంతో పట్టణానికి చెందిన బెస్త కార్మికుడు చెందిన బాదం సురేందర్ (48) శుక్రవారం మృతి చెందాడు. గ్రామస్థులు, కుటుం బసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బెస్త బజార్‌కు చెందిన సురేందర్ చాపలు పట్టే వృత్తిలో స్థిరపడి జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ద్విచక్ర వాహనంపై డోర్నకల్‌కు వెళ్లి వలలు తీసుకొని తిరిగి గార్ల వస్తున్న సమయంలో తీర్లాపురంలో సమీపంలో గార్ల నుంచి డోర్నకల్ వెళ్తున్న ఏటీఎంలో డబ్బులు సమకుర్చే కారు మోటార్ సైకిల్‌ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య రాజేశ్వరి, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన జిల్లా క్రీడాకారులు

జనగామ కల్చరల్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): జనగామ జిల్లాకు చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. శుక్రవారం జనగామలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన 64వ 'సుబ్రతో కప్' ఫుట్‌బాల్ జిల్లా స్థాయి టోర్నమెంట్‌లో స్టేషన్ ఘన్‌పూర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ స్కూల్, జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు తెలిపారు. అండర్ -15, 17 విభాగాల్లో మొత్తం 44 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో నిలిచారన్నారు. వీరు ఈనెల 25, 26 తేదీల్లో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ఫుట్‌బాల్ కోచ్ లింగ్యా, పీడీ కిషన్, కె.వేణుమాధవ్, పీఈటీ వేణు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం మీదికి తెచ్చిన టీవీ సీరియల్..!

- అన్నం పెట్టమన్న భర్త.. సీరియల్ బ్రేక్‌లో పెడుతానన్న భార్య
- కోపోద్రిక్తుడై మందలించిన భర్త..
- కొడుకుతో సహా పురుగులమందు తాగిన భార్య
- కొడుకు సాత్విక్ పరిస్థితి విషమం



చికిత్స పొందుతున్న సాత్విక్

బయ్యారం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : ఆ ఇల్లాలికి భర్త ఆకలి కన్నా టీవీ సీరియలే ముఖ్యమైంది.. పొలం పనులు ముగించుకొని ఇంటికి వచ్చిన భర్త అన్నం పెట్టమని భార్యకు చెప్పగా.. ఆ ఇల్లాలు ఆగు టీవీ సీరియల్ మంచి ఇంట్రెస్ట్ గా ఉంది బ్రేక్ టైంలో పెడుతానని బదులిచ్చింది.. దీంతో కోపోద్రిక్తులైన భర్త మందలించడంతో క్షణికావేశానికి గురైన ఆ ఇల్లాలు పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటమే కాకుండా, నవ మాసాలు కని పెంచిన కొడుకు కూడా తాపించింది. మానవ హృదయాలను చలింపజేసే ఈ విషాదకర ఘటన శుక్రవారం మహబూబాబాద్ జిల్లా బయ్యా రం మండలం కోడిపుంజల తండాలో చోటుచేసుకుంది. భర్త రాజు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.

కోడిపుంజల తండాకు చెందిన దారావత్ రాజు-కవితలకు ఇరువురు సంతానం. వీరి దాంపత్య జీవితం అన్యూన్యంగా సాగుతోంది. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించే రాజు ఎప్పటిలాగే గురువారం కూడా పొలం పనులు ముగించుకొని ఇంటికి వచ్చాడు. ఆకలితో వచ్చిన రాజు అన్నం పెట్టమని భార్య కవితకు చెప్పాడు. అప్పటికే ఇంట్లో టీవీ సీరియల్ చూస్తున్న కవిత సీరియల్ ఇంట్రెస్ట్‌గా ఉంది.. కొద్దిసేపు ఆగు పెడుతానని బదులిచ్చింది. దీంతో భాగా ఆకలితో ఉన్న రాజు కోపోద్రిక్తులై నీకు భర్త ఆకలి ముఖ్యమా.. లేక టీవీ సీరియల్ ముఖ్యమా.. అని భార్యను మందలించాడు. ఈ క్రమంలోనే కొంత సేపు వారిరువురి నడుమ ఘర్షణ చోటు చేసుకున్నట్లు తెలిసింది. అనంతరం మన స్థాపం చెందిన కవిత శుక్రవా రం తెల్లవారుజామున ఇంట్లోని పురుగుల మందును మొదట కొడుకు సాత్విక్‌కు తాపించి తను తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు రాజు పేర్కొన్నారు. అంతేకాక కూతురికి కూడా తాపిస్తుంటుంటే తాను అడ్డుకున్నట్లు తెలిపారు. కాగా, పురుగుల మందు సేవించిన ఇరువురిని చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించగా.. సాత్విక్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించినట్లు తెలిసింది. ప్రస్తుతం కవిత ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు సమాచారం. ఈ విషయమై పోలీసులను వివరణ కోరగా.. విషయం తమ దృష్టికి వచ్చింది కానీ ఇంకా ఫిర్యాదు అందలేదన్నారు. ఫిర్యాదు ఆధారంగా కేసు దర్యాప్తు సాగిస్తామన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తాడ్వాయి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై పూజరి నర్సింహయ్య(45) 10 రోజుల క్రితం ఉరి వేసుకుని చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని కాటాపూర్‌లోని కేసీఆర్ కాలనీలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కుటుంబ కలహాలతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాడుతో నర్సింహయ్య దూలానికి ఉరి పెట్టుకున్నాడు. గమనించిన చుట్టు పక్కల వారు పొలం దగ్గర పనులకు వెళ్లిన కుమారులకు సమాచారం అందించారు.

వెంటనే ఇంటికి చేరుకున్న కుమారులు, భార్య స్పృహ తప్పి ఉన్న నర్సింహయ్యను వరంగల్ ఎంజీఎంకు తరలించారు. ఈ క్రమంలో ఆస్పత్రిలో 10రోజుల పాటు నర్సింహయ్య చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పెద్ద కుమారుడు రాజేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

కలుషిత నీరు తాగి విద్యార్థులకు అస్వస్థత

- ప్రభుత్వ ఆస్పత్రిలో 11 మందికి చికిత్స
- ప్రమాదం ఏమీలేదంటున్న వైద్యులు
- ఫోరెన్సిక్ ల్యాబ్‌కు నీటి తరలింపు



వంద పడకల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

భూపాలపల్లి టౌన్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో కలుషిత నీరు తాగి 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరిని స్థానిక వంద పడకల ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతున్నారు. సంఘటనకు సంబంధించి పాఠశాల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, విద్యార్థులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..భూపాలపల్లి పట్టణంలోని గాంధీనగర్‌లో ఓ ప్రైవేట్ భవనంలో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్వహణ జరుగుతోంది. శుక్రవారం ఉదయం అల్పాహారం చేసిన విద్యార్థులు తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్ వద్దకు వెళ్లి 11 మంది విద్యార్థులు నీటిని తాగారు. అందులో ఒక విద్యార్థి నీళ్ల వాసన వస్తున్నాయని అక్కడున్న సైన్స్ ఉపాధ్యాయుడికి తెలియజేయడంతో వెంటనే పరుగెత్తుకుని వచ్చి సదరు ఉపాధ్యాయుడు ఆ నీటిని తాగి చూశాడు. ఈ క్రమంలో ఆ నీరు కలుషితమయ్యాయని, నీటిని ఎవరూ తాగవద్దని విద్యార్థులను హెచ్చరించాడు. విషయాన్ని పసిగట్టిన సైన్స్ ఉపాధ్యాయుడు టి.రాజేందర్ వెంటనే ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లుకు ఫోన్ చేసి సమాచారం అందించాడు. ఈ నేపథ్యంలో హుటాహుటిన వచ్చిన వెంకటేశ్వర్లు సైన్స్ ఉపాధ్యాయుడు ఇద్దరు కలిసి 11 మంది విద్యార్థులను సమీపంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు.

ఈ ఘటనలో పాఠశాలలో ఐదు నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు రాహుల్, అరవింద్, లక్ష్మణ్, శివ, మహేష్, బిట్టు, శ్రావణ్, నాగచైతన్య, రామ్ చరణ్, అజయ్‌కుమార్, రామచరణ్‌లు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే స్పందించిన వైద్యులు విద్యార్థులకు వైద్య సేవలు అందించారు. ఆర్‌ఓ ప్లాంట్‌లోని నీటిని తెప్పించుకొని పరిశీలించారు. అనంతరం ఆ నీటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించినట్లు వైద్యులు తెలిపారు. ఆ నీటిలో రసాయనాలు కలిపినట్లుగా అనుమానాలు వస్తున్నాయని తెలిపారు. నీటిలో రసాయనాలు కలవడానికి ఎవరికి అవసరం ఉంది.. ఎందుకు కలిపారు అనే విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు ఆ దిశగా విచారణ చేపట్టనున్నట్లు సీఐ నరేష్‌కుమార్ తెలిపారు. చికిత్స పొందుతున్న 11 మంది విద్యార్థులకు, సైన్స్ ఉపాధ్యాయుడికి ప్రమాదం లేదని వైద్యులు ధ్రువీకరించారు. సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న మునిసిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ ఆసుపత్రికి వెళ్లి సంఘటన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

ఉరేసుకొని బలవన్మరణం

తాడ్వాయి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ఉరి వేసుకొని యువకుడు బలవన్మరణం చెందిన సంఘటన తాడ్వాయి మండలం పంబాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నాలి నాగేశ్వరావు(24) అనే యువకుడు అనారోగ్య కారణంతో మనస్తాపానికి గురై ఆరుబయట మామిడి చెట్టుకు తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. తండ్రి ముసలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం ఆస్పత్రికి తరలించడం జరిగిందన్నారు

పురుగుల మందు తాగి ..

ములుగు, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి) పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ములుగు జిల్లా కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని జగ్గన్నపేట గ్రామానికి చెందిన గుండెబోయిన చిన్న రాజయ్య(42) పట్టణంలోని ఓ ఫర్టిలైజర్ షాపు వద్ద ఆఫ్‌లీటర్ పురుగుల మందు తీసుకొని పక్కనే ఉన్న ఓ గల్లీలో సేవించాడు. ఈ క్రమంలో గమనించిన అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మందు డబ్బాను లాగి పడేసి వెంటనే జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు.

పరిశీలించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి రెఫర్ చేశారు. అంబులెన్స్‌లో వరంగల్‌కు తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో చిన్న రాజయ్య మరణించారని తెలిపారు. అయితే కడుపు నొప్పి బరించలేక పురుగులమందుతాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి భార్య సుజాత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కాగా మృతుడికి భార్య, కుతురు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క



గంగారం రైతు వేదికలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

గంగారం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : ములుగు నియోజకవర్గంలోని గిరిజన గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయమని పంచాయతీ రాజ్, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే పనుల జాతరలో భాగంగా గంగారం మండలంలో శుక్రవారం రూ.8 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా స్థానిక రైతు వేదికలో జరిగిన సమావేశంలో పాల్గొని, మాట్లాడారు. ముందుగా పుట్టల భూపతి గ్రామంలో రూ.కోటి 60 లక్షలతో రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.కోటి 50లక్షలతో ఎంపీడీవో భవన నిర్మాణానికి భూమిపూజ చేసి, మొక్కలు నాటారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తెల్ల రేషన్ కార్డు వారికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని మంత్రి వివరించారు. రైతులకు యూరియా కొరత రాకుండా కేంద్రంతో మాట్లాడి యూరియా దిగిమతి చేస్తున్నామన్నారు. అనంతరం అర్హులైన 400మందికి తెల్లరేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో, ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డీఆర్డీడీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, డీపీవో హరిప్రసాద్, డీఎస్‌వో ప్రేమ్ కుమార్, ఏడీఏ శ్రీనివాస్, సీడీపీవో నిలోఫర్ అజ్మీ, తహసీల్దార్ బాలకృష్ణ, ఎంపీడీవో మున్నార్‌బేగ్, పీఆర్ ఈఈ వీరభద్రం, విద్యాసాగర్, హౌసింగ్ పీడీ రాజయ్య, పార్టీ కార్యకర్తలు జాడి వెంకటేశ్వర్లు, ఈసం రమా పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల లక్ష్యమే 'పనుల జాతర'

ములుగు కలెక్టర్ దివాకర



ఇంకుడుగుంత నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న కలెక్టర్ దివాకర

ఏటూరునాగారం రూరల్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో అభివృద్ధి పనులే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ టీఎస్.దివాకర అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పనుల జాతరను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి సంబంధించి 266 పనులను జిల్లావ్యాప్తంగా చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పనుల్లో పాల్గొనే ఉపాధి కార్డు లబ్ధిదారుడు రోజుకు రూ. 307 లబ్ధి పొందే అవకాశం ఉందని, దానిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. చిన్నబోయినపల్లిలో రైతులకు క్యాటిల్‌షెడ్, ఇంకుడుగుం తలు, నీటి సంరక్షణ కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన కలెక్టర్ వ్యక్తిగత పనుల కింద పౌల్ట్రీషెడ్లు, నాడెపు కంపోస్టు పీట్లు, అజోళ్ల పెంపకం, హార్టీకల్చర్ ప్లాంటేషన్, తదితర కార్యక్రమాలను పనుల జాతరలో చేపట్టనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ సంపత్‌రావు, ఎంపీడీవో శ్రీనివాస్, పాల్గొన్నారు.

కొనసాగుతున్న వరద ప్రవాహం



సమ్మక్క సాగర్ నుంచి దిగువకు వెళ్తున్న వరద నీళ్లు

కన్నాయిగూడెం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం వద్ద ఉన్న సమ్మక్క సాగర్ బ్యారేజీలోకి ఎగువనుంచి వరద ప్రవాహం కొనసాగుతోంది. గత కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలతో ఎగువన ఉన్న ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదలడంతో ఎరిగిన వరద ప్రవాహం వర్షాలు తగ్గుముఖం పట్టడంతో గురువారం ఉదయం నుండి తగ్గుముఖం పడుతోంది. శుక్రవారం సాయంత్రానికి మరింత తగ్గింది. ఎగువనుంచి 5,64,150 క్యూ సెక్కుల ఇన్ ఫ్లో వస్తుండడంతో బ్యారేజీలోని మొత్తం 59 గేట్లు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగవకు వదులుతూ బ్యారేజీని ఫ్రీ ఫ్లోగా ఉంచారు. సమ్మక్క సాగర్ వద్ద 80.75 మీటర్ల నీటి మట్టం నమోదయింది.

తగ్గుముఖం పట్టిన గోదావరి

మంగపేట (ఆంధ్రజ్యోతి) : ములుగు జిల్లా మంగపేట మండలంలోని కమలాపురం బిల్ట్ ఇంటెక్‌వెల్ వద్ద గోదావరి వరద నెమ్మదిగా తగ్గుముఖం పట్టింది. సముద్ర మట్టానికి శుక్రవారం సాయ ంత్రం వరకు 78 పీట్ల వరకు వరద కన్పించింది. ఇంకా తగ్గే అవకాశం ఉందని కేంద్ర జల వనరుల శాఖ అధికారులు తెలిపారు. వరద తగ్గుతుండడంతో కమలాపురం ఎర్రవాగు, మంగపేట గౌరారం వాగు నుంచి ఉన్న బ్యాక్‌వాటర్ కూడా నెమ్మదిగా తగ్గుతుంది. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు వరదలు తగ్గుముఖం పట్టడంతో ఊపిరి పీల్చుకున్నారు.

మేడిగడ్డ బ్యారేజీకి కొనసాగుతున్న వరద ప్రవాహం

మహదేవపూర్ రూరల్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీకి వరద ప్రవాహం కొనసాగుతోంది. బ్యారేజీలోకి 6.21లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా 85గేట్లను ఎత్తి అంతే నీటిని దిగువకు పంపిస్తున్నారు. కాగా బ్యారేజీ వద్ద నీటి మట్టం 7మీటర్లు ఎత్తులో ప్రవహిస్తుంది.

యథావిధిగా అంతర్రాష్ట్ర రాకపోకలు

వాజేడు, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): గోదావరి వరదల కారణంగా నిలిచిపోయిన అంతర్రాష్ట్ర రాకపోకలు శుక్రవారం నుంచి యథావిధిగా కొనసాగుతున్నాయి. గోదావరికి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో తెలంగాణ-చత్తీస్‌గడ్‌కు రాకపోకలు మూరు అయ్యాయి. 163వ జాతీయ రహదారి టేకులగుడెం వద్ద ఉన్న రేకుమాగు వాగుకు వరద ఉధృతి కారణంగా జాతీయ రహదారిని ముంచెత్తడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మూడు రోజులుగా ప్రయాణాలు నిలిచిపోవడంతో వాహనదారులు స్వస్థలాలకు పయనం అయ్యారు.

వరంగల్ మార్కెట్ ధరలు

(రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
పత్తి	7620	5300
మక్కలు	2116	1521
కందులు	5912	3022
పెసళ్లు	7022	3022
పల్లికాయ (సూక)	6010	3450
పల్లికాయ (పచ్చిది)	4300	1575
పసుపు (కాడి)	11303	9534
పసుపు (గోల)	10559	8700
తేజ మిర్చి	12000	8500
తేజ ఏసీ	14400	11500
వండర్‌హాట్	11000	6000
వండర్‌హాట్ ఏసీ	15500	11500
యూఎస్341ఏసీ	14500	7000
దీపిక	9000	8000
సింగిల్‌పట్టి ఏసీ	-	-
తాలు మిర్చి	6000	3000

- వరంగల్ వ్యవసాయం

గణపతి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి


ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ



ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

ఏటూరునాగారం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): గణపతి నవరాత్రి ఉత్సవాలను శాంతి భద్రతల మధ్య జరుపుకోవాలని ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఉత్సవ కమిటీలను కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన గణపతి ఉత్సవాలు, ముస్లిం కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, ప్రభుత్వం విధించిన నియమాలను పాటించి, ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఏఎస్పీ సూచించా రు. గణపతి మండపాల వద్ద ఇద్దరు కమిటీ సభ్యులు తప్పనిసరిగా ఉండాలని, అవాంఛనీయ సంఘటనలను నివారించడానికి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గట్టి భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై రాజకుమార్, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయాల కమిటీ చైర్మన్‌లు అలువాల శ్రీనివాస్, పెండ్యాల ప్రభాకర్, వంగాల వీరన్న, మైనార్టీ జామా మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ పాషాతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



WANTED

★ Wanted English & Computer Science faculty to Work for Reputed Institution Contact.No: 9676481370

AJW-243405

WANTED

★ Wanted Teacher to teach LKG Mother Teacher & Hindi (1toV) purely EM. Come with resume, Timings : 9.30 am to 5.00 pm Kothur, HNK. Cont : 9293920935

AJW-7675

WANTED

★ IIT, JEE Mains/Advanced మ్యాథ్స్ సబ్జెక్టు బోధించుటకు అనుభవము కల్గిన ప్రొఫెసర్/ లెక్చరర్ కావలెను. 5 pm తర్వాత సంప్రదించండి. సెల్ : 8985232423, HNK

AJW-27924

WANTED

★ Dynamic Security Service నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు ఫీల్డ్ ఆఫీసర్ మరియు మార్కేటింగ్ ఎగ్జిక్యూటివ్స్ ఆంధ్రలో మరియు తెలంగాణ కరీంనగర్, మంచిర్యాల మరియు వరంగల్‌లో కావలెను. మరియు female సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Nirmala Mall JPN Road Warangal. 9121167235, 7386322260

AJW-243403

ఉద్యోగావకాశాలు

★ మహిళల కోసం ప్రత్యేక అవకాశాలు మహిళ ఆఫీసర్లు వయస్సు : 25సం॥ నుండి 45 సం॥ వరకు కానీన విద్యా అర్హత : ఏదైనా డిగ్రీ జీతం : 20 వేల నుండి పై వరకు (అదనపు ప్రోత్సాహకాలు). సం॥ప్ర॥ 7799677977

AJW-7674

FLATS FOR SALE

★ Ready to Occupy 1BHK, 2BHK, 3BHK Flats with all Facilities are for sale @ 941 Sqft to 1914 Sqft with Reasonable Prices at Vikas Nagar & Basit Nagar HNK. Cell.No: 8897221187, 9177592357.

AJW-243133

PLOTS FOR SALE

★ Clear Title PRIME Open plots for sale 563 Sq. yards at Prakash Reddy peta And 825 Sq.yards at Rangashaipet, direct owners. Contact no: +91 9949108051

AJH-003407

PLOT FOR SALE

★ 2 Plots for sale, each measuring 500 sq. yads E/F Main Road Rampur Hanumakonda Opp. Bharath Petrol Pump. Ph 8977727776

AJH-01298

SHUTTER FOR SALE

★ వరంగల్ చౌరస్తాలో విక్టరీ ఎస్టేట్ నందు గల షట్టర్ నెం.788 (రెడీస్ కలర్ ల్యాబ్ వెనుక) అమ్మబడును. సం॥ప్ర॥ 9849404363

AJW-243135

రిసార్ట్స్

★ వరంగల్ జిల్లాలో మొట్ట మొదటి సారిగ రిసార్ట్ మెంబర్ షిప్ కలిగి 121 Sq.yards లో 12 పండ్ల మొక్కలతో కేవలం. 10,000 EMI తో ప్లాట్ మీ సొంతం చేసుకోండి. సం॥ప్ర॥ 9390111828, 9618372299

AJW-243404

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
9985411677
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి


3+2 స్కీం కలదు

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే.
అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

సైన్స్‌కు పట్టం!

- సృజనాత్మకతను వెలికితీసేందుకు విజ్ఞాన్ మంథన్
- విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు
- ఆరో తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు ఆన్‌లైన్‌లో పరీక్ష
- విజ్ఞాన్ మంథన్ ప్రవేశ పరీక్షకు ఆహ్వానం
- సెప్టెంబరు 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు
- ప్రతిభావంతులకు జాతీయ ప్రయోగశాలలను వీక్షించే చాన్స్
- జిల్లాలో ఆరు నుంచి ఇంటర్ వరకు 26వేల మంది విద్యార్థులు



జఫర్‌గఢ్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు కేంద్రం పలు కార్యక్రమాలను అమలుచేస్తోంది. ఇందులో భాగంగా కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు వెలికితీసేందుకు, సైన్స్‌పై మక్కువ పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం విద్యార్థి విజ్ఞాన్ మంథన్ (వీవీఎం) పేరుతో జాతీయ స్థాయిలో ప్రతిభాన్వేషణ్ పరీక్షను నిర్వహిస్తోంది. ఇందులో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు, దేశంలో సీఎస్ఐఆర్, ఐఎస్ఆర్‌వో, బార్క్, డీఆర్‌డీవో, ప్రముఖ జాతీయ ప్రయోగశాలలు, పరిశోధనా సంస్థలను చూసే అవకాశాన్ని కల్పిస్తోంది. పరిశోధన, ప్రయోగ రంగాల వైపు ఆసక్తి కలిగేలా చేయడమే లక్ష్యంగా విద్యార్థి విజ్ఞాన్ మంథన్ (వీవీఎం) ప్రతిభా పోటీలు నిర్వహించనుంది. కేంద్రం పరిధిలోని విజ్ఞాన భారతి, ఎన్‌సీఈఆర్టీ సంయుక్తంగా నిర్వహించే ఈ పోటీల కోసం 2025-26 విద్యా సంవత్సరానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. 6వ తరగతి నుంచి ఇంటర్ చదువుతున్న వారు ఈ పోటీలకు అర్హులు. ప్రతిభకు అనుగుణంగా నగదు ప్రోత్సాహకాలు, బహుమతులు అందిస్తారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.వీవీఎం.ఓఆర్‌జీ.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. పరీక్షకు యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌తో లాగిన్ అయ్యి వివరాలు నమోదు చేయాలి.

పరీక్ష విధానం..

జూనియర్, సీనియర్ విభాగాల్లో పరీక్షను నిర్వహిస్తారు. 6నుంచి9 తరగతుల విద్యార్థులను జూనియర్లుగా, పది, ఇంటర్ విద్యార్థులను సీనియర్లుగా పరిగణిస్తారు. తెలుగు, హిందీ, ఇంగ్లీషుతో పాటు 14 భాషల్లో ఆన్‌లైన్‌లో పరీక్షను నిర్వహిస్తారు. 90 నిమిషాల్లో 100 ప్రశ్నలకు సమాధానాలు రాయాల్సి ఉంటుంది. గణితం, భౌతిక, రసాయన, జీవశాస్త్రాల నుంచి 50శాతం, భారతదేశం కృషిపై20, శాస్త్రవేత్తల పరిశోధనలపై 20, లాజికల్ రీజనింగ్‌పై 10 శాతం ప్రశ్నలు ఉంటాయి. విద్యార్థి ఇంటి నుంచే ఆన్‌లైన్ విధానంలో మొబైల్, ల్యాబ్ డెస్క్‌టాప్, ల్యాప్‌ట్యాప్‌ల ద్వారా పాల్గొనవచ్చు. సెప్టెంబరు 1న నమూనా పరీక్ష నిర్వహిస్తారు. జూనియర్లకు అక్టోబరు 28 నుంచి నవంబరు 2 వరకు, సీనియర్లకు నవంబరు 19 నుంచి 23 తేదీల్లో వారికి నచ్చిన రోజు పరీక్ష రాయవచ్చు. 2026 జనవరి 4న రాష్ట్ర స్థాయి, జనవరి 30న జాతీయ స్థాయి పోటీలు ఉంటాయి. విద్యార్థులు తమ ఆసక్తిని బట్టి నచ్చిన భాషలో పరీక్ష రాయవచ్చు. ప్రతిభను చూపిన విద్యార్థులకు స్థాయిని బట్టి ధ్రువపత్రాలు, నగదు ప్రోత్సాహకాలు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేస్తారు.

నగదు ప్రోత్సాహకాలు, ఉపకార వేతనాలు..

పాఠశాల స్థాయి పోటీల్లో 18 మంది చొప్పున, జిల్లా స్థాయి పోటీల్లో సబ్జెక్టుకు ముగ్గురు చొప్పున ఎంపిక చేస్తారు. వీరికి ఆన్‌లైన్‌లో ప్రశంసాపత్రం అందజేస్తారు. రాష్ట్ర స్థాయి పోటీలకు 20 మందిని ఎంపిక చేస్తారు. వీరికి ధ్రువీకరణ పత్రం, మెమెంటో, రూ.5వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు చొప్పున నగదు బహుమతిగా అందజేస్తారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన ముగ్గురికి రూ.25వేలు, రూ.15వేలు, రూ.10 వేలు చొప్పున ఇస్తారు. అంతేకాకుండా వీరికి దేశంలోని పరిశోధన, అభివృద్ధి సంస్థలను సందర్శించే అవకాశంతో పాటు ఏడాది పాటు నెలకు రూ.2 వేలు చొప్పున ఉపకార వేతనం అందజేస్తారు. అర్హత గల విద్యార్థులు ప్రతిభా పోటీలను సద్వినియోగం చేసుకోవాలి.

సెప్టెంబరు 30 వరకు దరఖాస్తులు

జిల్లాలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మొత్తం 191 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు 54 ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఇందులో మొత్తం సుమారు 26,200 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఆసక్తి గల వారు వీవీఎం పోర్టల్‌లో రూ.200 చెల్లించి వివరాలు నమోదు చేసుకోవాలి. సెప్టెంబరు 30 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది.

ఉపాధ్యాయుల కృషి అవసరం..
చింతల ఉపేందర్, జిల్లా సైన్స్ అధికారి, జనగామ



విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తిని కలిగించి నూతన ఆవిష్కరణల వైపు ప్రోత్సహించేందుకు వీవీఎం పరీక్ష ఉపకరిస్తుంది. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు చక్కని మార్గం. పిల్లల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుంది. విజ్ఞాన్ మంథన్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి.

కొనసాగుతున్న ఉర్సు ఉత్సవాలు




దర్గాలో మొక్కులు చెల్లిస్తున్న ఎంపీ కావ్య, మేయర్ సుధారాణి, ఎమ్మెల్యేలు నాయిని, కేఆర్.నాగరాజు, సీపీ

- దర్శించుకున్న పలువురు ప్రముఖులు

కాజీపేట, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలు రెండో రోజు శుక్రవారం వైభవంగా సాగాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో సందడి నెలకొంది. దర్గా ప్రాంతాల్లో వెలిసిన షాపుల వద్ద భక్తులతో కిటకిటలాడాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్గాను సందర్శించి బియాబాని సమాధిని సందర్శించి చాదర్‌కప్పిమొక్కులు చెల్లించారు. ఎంపీ కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, మేయర్ సుధారాణి, సీపీ సన్‌ప్రీత్ సింగ్, స్థానిక ఇన్‌స్పెక్టర్ వై.సుధాకర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకన్నతోపాటు పోలీస్ అధికారులు దర్గాను దర్శించుకుని మొక్కు లు చెల్లించారు. దర్గా సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ హాల్‌లో 'మతాలకన్నా మానవత్వం గొప్పదనే' అంశంపై ప్రత్యేక యూనిటీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాంతి భద్రతలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా స్థానిక ఇన్‌స్పెక్టర్ వై.సుధాకర్‌రెడ్డి బృందం బందోబస్తు నిర్వహించింది.

మిల్లర్లు.. మహా మాయగాళ్లు

(5వ పేజీ తరువాయి)

సీఎంఆర్‌ను ప్రభుత్వానికి అప్పగించకుండా కుప్పిగంతులు వేస్తున్నారు. 2.76లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని గత ఫిబ్రవరిలో అధికారులు ఈ వేలం వేశారు. వేలంలో దక్కించుకున్న కాంట్రాక్టర్లకు బియ్యాన్ని అప్పగించేందుకు జూలై, ఆగస్టు నెలల్లో మిల్లులకు వెళ్లగా.. బియ్యం జాడలేకపోవటంతో పౌరసరఫరాల శాఖ అధికారులు అవాక్కయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.407.55 కోట్ల విలువ చేసే బియ్యాన్ని మిల్లర్లు పక్కదారి పట్టించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో రంగంలోకి దిగిన పౌరసరఫరాల శాఖ అధికారులు మిల్లర్ల నుంచి బియ్యాన్ని రికవరీ చేసేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధానంగా వరంగల్ జిల్లాలో రూ.151.40కోట్ల విలువైన బియ్యం మాయం కాగా, మిల్లర్ల నుంచి రూ.86.05కోట్లు విలువైన బియ్యాన్ని రికవరీచేసినట్లుగా సమాచారం. హనుమకొండ జిల్లాలో రూ.99.36కోట్ల విలువైన బియ్యం అక్రమంగా అమ్ముకోగా, మిల్లర్ల నుంచి రూ.73.12కోట్ల విలువైన బియ్యాన్ని, జనగామ జిల్లాలో రూ.103.78కోట్ల విలువైన బియ్యం తరలించగా, మిల్లర్ల నుంచి రూ.93.9కోట్ల విలువైన బియ్యాన్ని రికవరీ చేశారు. మొత్తంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి సుమారు రూ.407కోట్ల విలువైన బియ్యం మాయం కాగా, ఇప్పటి వరకు అధికారులు సుమారు రూ.253కోట్ల వరకు రికవరీ చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే మిల్లర్లు మాయం చేసిన బియ్యం వివరాలను పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి నుంచి వచ్చే ఆదేశాల మేరకు రికవరీతో పాటు కేసులు నమోదు చేసే అవకాశం ఉందని ఆంధ్రజ్యోతికి ఓ అధికారి తెలిపారు.

రీసైక్లింగ్‌తో ఆదాయానికి గండి

సీఎంఆర్ విధానంలో భారీగా అక్రమాలు జరుగుతున్నాయనే ప్రచారం జరుగుతోంది. ధాన్యం తీసుకున్న మిల్లర్లు గడువులోగా మరాడించి బియ్యాన్ని అప్పగించాల్సి ఉన్నప్పటికి కొందరు మిల్లర్లు ప్రభుత్వ ధాన్యంతో అక్రమ వ్యాపారం చేస్తున్నారనే వ్యాఖ్యలు వినబడుతున్నాయి. ప్రభుత్వం నుంచి తీసుకున్న ధాన్యాన్ని మిల్లర్లు మారాడించి, వచ్చిన బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించి వ్యాపారం చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇటీవల విజిలెన్స్ అధికారుల దాడుల్లో బియ్యం పక్కదారి కేసులు అనేకం వెలుగులోకి వస్తున్నాయి.

రూపాయి పెట్టుబడి లేకుండా మిల్లర్లు లక్షల్లో దందా సాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒకవేళ నిర్ణీత కాలంలో బియ్యం అప్పగించాలని అధికారులు ఒత్తిడి చేస్తే రేషన్ బియ్యాన్నే రీసైక్లింగ్ చేసి అప్పగిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. అధికార పార్టీ నేతలు, అధికారుల అండతో కొందరు మిల్లుల నిర్వాహకులు డీలర్లు, దళారుల వద్ద రేషన్ బియ్యం కొనుగోలు చేసి, వాటికి పాలిష్ చేసి సీఎంఆర్ అప్పగిస్తున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ధాన్యాన్ని మరాడించి బయట మార్కెట్‌లో కిలో రూ.40 నుంచి రూ.50 వరకు విక్రయిస్తు సొమ్ము చేసుకుంటున్నారనే ప్రచారం జరుగుతోంది.

సమస్యలు తొలగేలా ప్రభుత్వ కార్యక్రమాలు

- గౌరవెల్లి ప్రాజెక్టు భూ సేకరణ కోసం రూ.25కోట్లు
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



పనుల జాతరలో వీర్లగడ్డ తండాలో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తొలగించేలా ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో నూతనంగా అంగన్‌వాడీ భవన నిర్మాణానికి మంత్రి పొన్నం శంకుస్థాపన చేశారు. అనంతరం వీర్లగడ్డ తండాలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గంలో పనుల జాతరలో 46 కార్యక్రమాలు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేస్తున్నామన్నారు. గ్రామపంచాయతీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, రోడ్లు, గ్రామీణ ప్రాంత సమస్యలు పనుల జాతరలో పరిష్కారమవుతాయన్నారు. పనుల జాతరలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తిచేసి కొత్త పనులు మంజూరు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో వైద్య, వ్యవసాయ పరంగా అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రాంత ప్రజలకు గౌరవెల్లి ప్రాజెక్టు గుండెకాయ లాంటిదన్నారు. ప్రాజెక్టు భూసేకరణ జరుగుతుందన్నారు. త్వరలోనే కాలువల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు భూ సేకరణ కోసం హనుమకొండ జిల్లాకు రూ.25కోట్లు నిధులు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ రాథోడ్, డీఆర్‌డీవో మేన శ్రీను, డీఎల్పీవో గంగాభవానీ, ఎంపీడీవో వీరేశం, తహసీల్దార్ రాజేష్, సీడీపీవో స్వరూప, ఏపీవో కుమారస్వామి, మాజీ సర్పంచ్ తుకారం, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చిట్టంపల్లి అయిలయ్య, కొల్గూరి రాజు, ఆదరి రవీందర్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

ఐనవోలు దేవస్థానం చైర్మన్‌గా ప్రభాకర్‌గౌడ్

- దేవస్థానం నూతన ట్రస్ట్‌బోర్డు ప్రమాణ స్వీకారం
- పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు, టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు



ట్రస్ట్‌బోర్డు ధర్మకర్తలచే ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎండోమెంట్ అధికారి అనిల్‌కుమార్, పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు, టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు

ఐనవోలు, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : ఐనవోలు మల్లికార్జునస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు ప్రమాణస్వీకారంను శుక్రవారం మల్లన్న సన్నిధిలో లాంచనంగా నిర్వహించారు. దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌గా మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్‌గౌడ్ ఎన్నికయ్యారు. 15 మంది ధర్మకర్తలకు గాను వివిధ కారణాలతో ముగ్గురు సభ్యులు హాజరుకాలేదు. 12 మంది ధర్మకర్తలతో దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ ప్రమాణస్వీకారం చేయించారు. ధర్మకర్తల ప్రమాణస్వీకారం పూర్తయ్యాక చైర్మన్ ఎన్నికను నిర్వహించారు. ధర్మకర్త మదూరి రాజు ప్రభాకర్‌గౌడ్‌ను చైర్మన్‌గా ప్రతిపాదించగా మరో ధర్మకర్త బందెల వెంకన్న బలపరిచారు. మిగిలిన ధర్మకర్తలు ఏకగ్రీవంగా ఆమోదించడంతో ప్రభాకర్‌గౌడ్‌ను చైర్మన్‌గా ప్రకటించారు.

ప్రమాణస్వీకారం చేసింది వీరే..

కమ్మగోని ప్రభాకర్‌గౌడ్(చైర్మన్), ధర్మకర్తలు, కూన చిరంజీవి, గడ్డం రేణుక, బరిగెల సదానందం, నూనావత్ కీమానాయక్, గుంటి కుమారస్వామి, బందెల వెంకన్న, బోయిని మహేందర్, బాలబోయిన రాజయ్య, మండల నర్సింహారెడ్డి, మదూరి రాజు, పాతర్లపాటి రవీందర్(ఆలయ ఉప ప్రధాన అర్చకుడు) ప్రమాణస్వీకారం చేశారు. ధరం పూర్ణచందర్, సిరిమిల్ల వరలక్ష్మి(దాత) అందుబాటులో లేని చేత ప్రమాణస్వీకారం చేయలేదు. పోలేపల్లి బుచ్చిరెడ్డి హాజరైనప్పటికి ఎమ్మెల్యే సూచన మేరకు ప్రమాణస్వీకారానికి దూరంగా ఉన్నారు. ఒంటిమామిడిపల్లి గ్రామం నుంచి ప్రతిసారి ఒకరికి ధర్మకర్తగా చోటు కల్పిస్తారు. ఈసారి ఎవరికీ అవకాశం దక్కలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు అలకపూనడంతో బుచ్చిరెడ్డి స్థానంలో ఆ గ్రామం నుంచి ఒకరికి అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రమాణ స్వీకారం పూర్తయ్యాక టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ధర్మకర్తలతోపాటు చైర్మన్‌ను సన్మానించారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చైర్మన్ చాంబర్‌లో చైర్మన్‌ను కుర్చీలో కూర్చుండపెట్టి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఈవో కె.సుధాకర్, వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాలొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి పాటుపడుతాం..

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నూతన కమిటీ ద్వారా ఆలయ అభివృద్ధికి పాటుపడుతామని తెలిపారు. వచ్చే జాతర వరకు భక్తులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఆలయ ప్రాంగణంలో పెండింగ్‌లో ఉన్న పనులను దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ద్వారా నిధులు సమీకరించి పూర్తిచేస్తామని తెలిపారు. ట్రస్ట్‌బోర్డు బాధ్యతగా భక్తులకు సేవలందించాలని సూచించారు.

భక్తులకు సేవలందిస్తాం..

చైర్మన్‌గా ఎన్నికైన ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ 45ఏళ్ల నుంచి రాజకీయాల్లో ప్రజాసేవలో ఉన్నానని గుర్తించి ఎమ్మెల్యే నాగరాజు ఒక బీసీ బిడ్డకు చైర్మన్‌గా అవకాశం కల్పించారని తెలిపారు. కాంగ్రెస్‌లో సీనియర్లు ఉన్నప్పటికి తనకు ఎమ్మెల్యే అవకాశం కల్పించారని, అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషిచేస్తామన్నారు.

వాహన 'సారథి'

- 25 నుంచి ఆర్టీఏలో నూతన పోర్టల్ ప్రారంభం
- త్వరలో లెర్నింగ్, డ్రైవింగ్ లైసెన్స్‌లన్నీ ఇందులోనే

ఖిలావరంగల్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం వాహన వినియోగదారులకు రవాణా శాఖ సేవలను మరింత సులభతరం చేసేందుకు నూతనంగా 'సారథి పరివాహన్' పేరుతో పోర్టల్‌ను ప్రవేశపెట్టింది. త్వరలో వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఇది అందుబాటులోకి రాబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రవేశపెట్టిన 'సిటిజన్ ఫ్రెండ్లీ సర్వీస్ ఇన్‌ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంట్' స్థానంలో కేంద్ర ప్రభుత్వం ఈ నూతన పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తోంది. ఇందులో మొదటగా లర్నింగ్ లైసెన్సులు, పర్మినెంట్ లైసెన్సుల వివరాలు నిక్షిప్తం చేస్తారు. ఇప్పటికే సికింద్రాబాద్, హైదరాబాద్‌లలోని ఆర్టీఏ కార్యాలయాలలో ప్రయోగాత్మకంగా ఈ పోర్టల్‌ను ప్రవేశపెట్టారు. ఈ నెల 25 నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రవేశపెట్టనున్నారు. ఇందుకోసం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆర్టీఏ కార్యాలయాల్లో ఏర్పాటు చేస్తున్నారు. అవసరమైన పరికరాలను బిగించి, అదనంగా నెట్ స్పీడ్‌ను పెంచుతున్నారు. సంబంధిత సిబ్బందికి శిక్షణ సైతం ఇచ్చారు. ఇప్పటికే నూతన కంప్యూటర్లు, నెట్ స్పీడ్, ఇతర పరికరాలు ఆయా కార్యాలయాలకు చేరాయి.

ప్రయోజనాలు..

ఇకనుంచి సారథి పోర్టల్‌లో లైసెన్సుల మొత్తం డాటాను ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆన్‌లైన్‌లోనే మార్చుకోవచ్చు. ఇందుకోసం నిర్ణీత ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. ఇంటి నుంచే లర్నింగ్ లైసెన్సు పొందవచ్చు. అదే విధంగా రెన్యూవల్స్, చిరునామా మార్పు వంటివి చేసుకునేందుకు వీలుకల్పించనున్నారు. కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ ఈ పోర్టల్‌లో నమోదు చేయనున్నారు. షోరూంలో వాహనం కొనుగోలు చేసినప్పుడే డీలర్ల వద్దే ఈ ప్రక్రియ పూర్తి చేస్తారు. కానీ, డ్రైవింగ్ లైసెన్సుల కోసం మాత్రం మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు నిర్వహించే పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.



వరంగల్ జిల్లా ఆర్టీఏ కార్యాలయం (ఫైల్)

వచ్చిన యంత్రాలు, కేబుల్స్



కేబుల్ వైర్లపై విద్యుత్ శాఖ కన్నెర్ర

- సీఎండీ ఆదేశించినా రీ-అలైన్‌మెంట్ చేసుకోని కేబుల్ ఆపరేటర్స్
- హైదరాబాద్ దుర్ఘటనతో రంగంలోకి దిగిన విద్యుత్ అధికారులు
- తొలుత వినియోగంలో లేని వైర్లను తొలగిస్తున్న సిబ్బంది
- పట్టించుకోని వారి కేబుల్ వైర్ల శాశ్వత తొలగింపునకు చర్యలు

రాంనగర్, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ శాఖ ఆదేశాలు బేఖాతరు చేస్తూ విద్యుత్ స్తంభాలపై ఇష్టానుసారంగా గుత్తులు, గుత్తులుగా ఏర్పాటు చేసిన కేబుల్ వైర్లను ఆ శాఖ అధికారులు తొలగించే పనిలో పడ్డారు. వివిధ కమ్యూనికేషన్‌లకు సంబంధించి కేబుల్‌వైర్లు విద్యుత్ స్తంభాలపై ప్రమాదం ఘంటికలకు సూచికగా కనిపిస్తున్నాయని, సరిచేసుకోవాలని కొద్దిరోజుల కిందట సీఎండీ స్వయంగా సూచించినప్పటికీ ఆపరేటర్లు పట్టించుకోలేదు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో తాజాగా కేబుల్ వైర్ల మూలాన ఓ చోట కృష్ణాష్టమి సందర్భంగా ఆరుగురు, మరో చోట వినాయక విగ్రహం తరలింపు సందర్భంగా ఇద్దరు యువకులు విద్యుదాఘాతంతో మృత్యువాత పడారు. దీంతో ఎన్పీడీసీఎల్ పరిధిలో అధికారులు అప్రమత్తమయ్యారు. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్‌వైర్లపై దృష్టి సారించారు. వినియోగంలో లేని వైర్లతో పాటు విద్యుత్ శాఖ ఆదేశాలను పట్టించుకోని వివిధ కమ్యూనికేషన్‌లకు చెందిన కేబుల్స్‌ను తొలగిస్తున్నారు.

పట్టించుకోని కేబుల్ ఆపరేటర్లు

విద్యుత్ స్తంభాలపై ఇష్టానుసారంగా గుత్తులు, గుత్తులుగా కేబుల్ వైర్లు ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి మార్చుకోవాలని కేబుల్ ఆపరేటర్లను సీఎండీ ఆయా సర్కిళ్ల అధికారుల ద్వారా ఆదేశాల జారీ చేసినా పెడచెవిన పెట్టారు. కిరాయి చెల్లిస్తున్నప్పటికీ నిబంధనలకు లోబడి నడుచుకోవాలనే పద్ధతిని కేబుల్ ఆపరేటర్లు ధిక్కరిస్తుండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో నిబంధనలు పాటించని కేబుల్ ఆపరేటర్ల వైర్లను తొలగిస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.



వరంగల్‌లో వినియోగంలో లేని కేబుల్ వైర్లను తొలగిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు

తొలుత వినియోగంలో లేనివి మాత్రమే..

ఎన్పీడీసీఎల్ పరిధిలో ప్రస్తుతానికి వినియోగంలో లేకుండా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్ వైర్లను మాత్రమే తొలగిస్తున్నారు. ఆ తర్వాత వినియోగంలో ఉండే వైర్లను రీ-అలైన్‌మెంట్ చేసుకోవాలని ఆపరేటర్లకు ఆదేశాలు జారీ చేసినట్లుగా తెలుస్తోంది. గడువులోగా చేసుకోకపోతే శాశ్వతంగా తొలగించేందుకు కార్యాచరణ రూపొందించినట్లుగా విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే తొలగింపు ప్రక్రియలో భాగంగా అక్కడక్కడ పని చేసే వైర్లు సైతం తీసేయడంతో వివిధ కమ్యూనికేషన్‌లకు అంతరాయం ఏర్పడి వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లుగా తెలుస్తోంది.

గణపతి ఉత్సవ కమిటీలతో సమావేశాలు

గణపతి మండపాల వద్ద కానీ, గణపతులను తరలించే క్రమంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సీఎండీ ఆదేశాలతో విద్యుత్ అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళుతున్నారు. పోలీసు శాఖ, మున్సిపాలిటీ శాఖల సహాయంతో గతంలో గణపతులు ఏర్పాటు చేసిన కమిటీల ఫోన్ నెంబర్లు తీసుకునిస్థానికంగా డీఈలు, ఏడీఈలు జాగ్రత్తలు చెబుతున్నారు. నూతనంగా దరఖాస్తు చేసుకునే కమిటీలతో సమావేశాలు ఏర్పాటుచేసి, ఆదే విధంగా పోలీస్ శాఖ ఏర్పాటు చేసే పీస్ కమిటీ సమావేశాల్లో పాల్గొని అక్కడ హాజరయ్యే కమిటీ సభ్యులకు విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించే ఏర్పాట్లలో ఉన్నట్లు విద్యుత్‌అధికారులు పేర్కొన్నారు. ప్రత్యేకంగా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కువ ఎత్తుతో ఉండే ప్రతిమల వద్ద నిఘాపెంచి ఆ ఏరియాలో క్లియరెన్స్ చేసే ఏర్పాట్లలో విద్యుత్ శాఖ అధికారులు ఉన్నారు. వరంగల్ ఎల్లంబజార్‌లో 45 ఫీట్ల ఎత్తుతో గణపతి ప్రతిమను ప్రతిష్ఠించనున్న నేపథ్యంలో ప్రత్యేకంగా సిబ్బందిని అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

వినియోగంలో లేనివి తొలగిస్తున్నాం..
గౌతమ్‌రెడ్డి, ఎస్ఈ వరంగల్

ప్రస్తుతానికి వినియోగంలో లేని కేబుల్ వైర్లను మాత్రమే తొలగిస్తున్నాం. పనిచేసే కేబుల్ వైర్లను ఆపరేటర్లు ఎంత తొందరంగా రీ-అలైన్‌మెంట్ చేసుకుంటే అంత మంచిది. కేబుల్ వైర్లతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వినాయక మం డపాల నిర్వాహకులు సైతం మండపాలతో పాటు తరలించే మార్గాల్లో విద్యుత్ వైర్లను తాకకుండా వెళ్లాలి. ప్రమాదాలకు ఆస్కారం ఉన్నట్లు అనిపిస్తే వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం అందజేసి మరమ్మతు చేయించుకోవాలి.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు



మహదేవపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న బీజేపీ నాయకులు

మహదేవపూర్ రూరల్/మహదేవపూర్ ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి) : హైదరబాద్ జీహెచ్‌ఎంసీ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో మండలానికి చెందిన బీజేపీ నాయకులు పోలీసులు శుక్రవారం ఉదయం ముందస్తు అరెస్టు చేశారు. ఈసంద ర్భంగా మండలాధ్యక్షుడు మనోజ్ మాట్లాడారు. వారివెంట నాయకులు బల్ల శ్రావణ్, వంశీ, సూరం మహేష్, పూర్ణచందర్, లింగంపల్లి జోగేశ్వర్, ఐలయ్య తదితరులున్నారు.

● ఏటూరునాగారం : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, అక్రమ అరెస్టులతో బీజేపీ పోరాటం ఆగదని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు వినుకొల్లు చక్రవర్తి ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయం ముట్టడికి యత్నించిన బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు వావిలాల జనార్ధన్, మండల కార్యదర్శి ఇర్సవడ్ల జగన్, ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి లొట్టపిట్టల అజిత్ తదితరులు ఉన్నారు.

● కాటారం : మండలంలోని పలువురు బీజేపీ నేతలను శుక్రవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. కొన్ని సంఘాలు పిలుపునిచ్చిన కార్యక్రమాన్ని నిరసిస్తూ బీజేపీ సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర నేత చల్ల నారాయణరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొమ్మన భాస్కర్‌రెడ్డి తదితరులను ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు ఉదయమే నేతలను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తు మీద వదిలిపెట్టారు.



ఏటూరునాగారం పోలీస్‌స్టేషన్‌లో ఉన్న బీజేపీ నాయకులు

ఏటీసీలో అడ్మిషన్ల కోసం విస్తృత ప్రచారం

కాటారం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ(ఐటీఐ)కి అనుబంధంగా ఏర్పాటు చేసిన కాటారం ఏటీసీ(అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్)లో 2025-2026 విద్యా సంవత్సరానికి గానూ ఆరు అత్యాధునిక కోర్సుల్లో అడ్మిషన్ల ప్రక్రియ కోసం అధికారులు, సిబ్బంది విస్తృత ప్రచారం చేపట్టారు. శుక్రవారం ఐటీఐ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ తిరుపతి ఆధ్వర్యంలో టీవోలు, ఏటీవోలు, ఏటీసీ సిబ్బంది కాటారం డివిజన్ పరిధిలోని ఐదుమండలాల్లో టాటా సంస్థ సమకూర్చిన ఆటోల్లో వెళ్లి అవగాహన కల్పించారు. మార్కెట్లు, పొలాలు, చేలల్లోకి వెళ్లి రైతులు, కూలీలతో మాట్లాడి పదో తరగతి పాసైన వారు ఈ నెల 28వ తేదీలోగా అడ్మిషన్లు పొందవచ్చని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఐటీఐ అధికారులు, సిబ్బంది ప్రకాష్‌రావు, రాజేష్, మారుతి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

తాడ్వాయి, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ములుగు వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, నాయకులతో కలిసి మండలలోని లబ్ధిదారులకు రూ. 3 లక్షల 21వేల 5వందలను సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేగ కళ్యాణి మాట్లాడుతూ రాష్ట్రం పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. నాయకులు పాక సాంబయ్య, ఇర్ప సునీల్, మంకిడి నర్సింహస్వామి, పీరిల వెంకన్న, బాగే నర్సింహులు, ఎండీ రహమాన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మిరపనారు మడుల పరిశీలన

కన్నాయిగూడెం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో మిరపనారు మడులు తెగుళ్ల బారిన పడే ప్రమాదం ఉందని రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏఓ మహేష్ అన్నారు. శుక్రవారం ఆయన రైతులతో కలిసి తుపాకులగూడెం, లక్ష్మీపురం గ్రామాలలోని మిరప నారు మడులను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం

గోవిందరావుపేట, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు రూ.150కోట్ల నిధులు విడుదల చేయడంపై మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్కల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, మద్దాలి నాగమణి, జెట్టి సోమయ్య, తేళ్ల హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కక్ష సాధింపు కోసమే తప్పుడు ఆరోపణలు

ములుగు టౌన్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి):కక్ష సాధింపు కోసమే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని సఖీ కేంద్రం సీఈవో కే.సాల్‌మోన్‌రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రణయ్ ప్రసాద్ అనే వ్యక్తి గతంలో సఖీ కేంద్రంలో లీగల్ కౌన్సిలర్‌గా పని చేశారు. కేంద్రం గైడ్‌లైన్స్‌కి వ్యతిరేకంగా పని చేస్తున్నాడని అతడిపై పలు ఆరోపణలు వచ్చాయన్నారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన కలెక్టర్ వెంటనే విచారణ కొరకు త్రిసభ్య కమిటీ వేశారన్నారు. రెండు నెలల సమగ్ర విచారణ అనంతరం అతడిని అధికారులు విధుల నుంచి తొలగించారని అన్నారు. అదే అక్కసుతో కొందరు మహిళలతో కలిసి తనపై తప్పుడు ఆరోపణలతో అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

బ్లాక్ డేను విజయవంతం చేయాలి

గణపురం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): పాత పెన్షన్ విధానాన్ని సాధించే దిశగా శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించే బ్లాక్ డే నిరసన కార్యక్రమాని విజయవంతం చేయండని టీఎస్‌పీసీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు ఎండి దిల్షాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల ఎంఈవో ఉప్పలయ్య చేతుల మీదుగా బ్లాక్ డే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దిల్షాద్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేడు మధ్యాహ్న భోజన సమయంలో నిర్వహించే బ్లాక్ డేకు ఉపాధ్యాయులు, పంచాయితీ సెక్రటరీలు, అగ్రికల్చర్, రెవెన్యూ అధికారులు, ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పీపీ, పోలీసు అధికారులను సత్కరించిన ఎస్పీ

కృష్ణకాలనీ, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): మహాముత్తారం మండలానికి చెందిన ఇరువురు నిందితులకు వివిధ కేసుల్లో శిక్షపడడంలో సమర్థవంతంగా పని చేసిన వారిని జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే శుక్రవారం సత్కరించారు. పీపీ ఎదులాపురం శ్రీనివాస్, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సీఐ నాగార్జునరావు, మహాముత్తారం ఎస్సై మహేంద్రకుమార్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ వెంకన్న, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ రమేష్‌లను సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎవరూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని, తప్పు చేస్తే చట్ట పరంగా శిక్ష నుంచి ఎవరూ తప్పించుకోలేరని ఆయన స్పష్టం చేశారు.

1/70 చట్టానికి విరుద్ధంగా

భూముల క్రయవిక్రయాలు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి సాయి

వెంకటాపురం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలో 1/70 చట్టానికి విరుద్ధంగా క్రయవిక్రయాలు జరుగుతున్నాయని, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఐటీడీఏ పీవో సమగ్ర విచారణ జరిపించాలని గోండ్వాన సంక్షేమ పరిషత్ (జీఎస్పీ) రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలవ్యాప్తంగా గ్రామ కంఠం భూమి అన్యాకాంతమవుతుందని, 2017లో ములుగు సబ్ కలెక్టర్ వీపీ.గౌతమ్ ప్రభుత్వ భూములను సర్వే నిర్వహించి సరిహద్దుల్లో దిమ్మెలను ఏర్పాటు చేస్తే గిరిజనేతరులు వాటిని సైతం కూల్చేసి ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు పూనెం మునేశ్వర్ రావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గొడవలకు ఆస్కారం లేకుండా వేడుకలు జరుపుకోవాలి

కృష్ణకాలనీ, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి గొడవలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని భూపాలపల్లి డీఎస్పీ అవిర్నేని సంపత్‌రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఐ నరేష్‌కుమార్ నేతృత్వంలో మండపాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏదైనా అత్యవసరం నిమిత్తం వెంటనే డయల్ 100కు గానీ, పోలీసు స్టేషన్‌లో గానీ సమాచారం అందించాలని సూచించారు. ఎస్సైలు సాంబమూర్తి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● తాడ్వాయి : మండలంలోని గణపతి ఉత్సవాల్లో పోలీసుల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఉత్సవాలు జరుపుతున్న కమిటీల వివరాలు, మండపం స్థలం, విగ్రహం ఎత్తు, సౌండ్ సిస్టమ్, విద్యుత్, అటవీ శాఖల అనుమతులు, నిమజ్జన వాహనం, ప్రాంతం వివరాలు తెలుపాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మండపాల్లో ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ సంపత్‌రావు

●వెంకటాపురం : ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రోత్సవాలు నిర్వహించుకోవాలని స్థానిక ఎస్సై కొప్పుల తిరుపతిరావు సూచించారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశమై మాట్లాడారు. మండపాల ఏర్పాటు కోసం ఆన్‌లైన్‌లో అనుమతి తీసుకోవాలని తెలిపారు.

● వెంకటాపూర్ :వినాయక చవితిని పురస్కరించుకుని మండలంలోని గ్రామాల్లో ఏర్పాటుచేసే వినాయక మండళ్ల నిర్వాహకులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని ములుగు సీఐ సురేష్ సూచించారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సై చల్ల రాజు అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సదస్సులో మండపాల నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక లారీలను నియంత్రించాలి: బీజేపీ

మంగపేట, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) మండలంలోని బూర్గంపహాడ్-ఏటూరునాగారం ప్రధాన రహదారిపై వందలాది ఇసుక లారీలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఇష్టారీతిగా నిలిపివేయడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ ఇసుక లారీలను నియంత్రించి ప్రమాదాలు జరుగకుండా చూడాలని కోరారు. ఈ మేరకు బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ రవిందర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రావుల జానకీరావు, బొల్లికొండ సాంబయ్య, నిడుదవోలు శ్రీనివాస్‌లు మాట్లాడారు. మండల ఉపాధ్యక్షుడు రామగాని నరేందర్, కార్యదర్శులు రోహిత్‌కుమార్, కావిరి సునీల్, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎంబడి నవీన్, బీజేపీ అనుబంధ సంఘాల నాయకులు కున్నం వెంకట్‌రెడ్డి, రామటెంకి సమ్మయ్య, గోపాల్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ప్రశాంత్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఏటూరునాగారం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొండాయి వైద్య అధికారి డాక్టర్ హెచ్. ప్రణీత్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాయిలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు పరీక్షలు చేసి వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా, రొయ్యూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని భూటారం గ్రామంలోనూ వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరానికి వైద్యాధికారి డాక్టర్ సుమలత హాజరై పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు.

టోల్ గేట్లను ఎత్తివేయాలి

ఏటూరునాగారం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఉన్న అటవీశాఖ ఫాస్టాగ్, పస్రా వద్ద ఏర్పాటు చేసిన టోల్ గేట్లను తక్షణమే ఎత్తివేయాలని తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు అన్నమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ఫాస్ట్ ట్రాక్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. టీడీపీ మండల కార్యదర్శి కంకణాల రామ్మూర్తి, నాయకులు కోకిల శివ, కేశవ, గండపల్లి నరేష్, కొయ్యడ రాంబాబుతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నానో యూరియాపై అవగాహన

వెంకటాపురం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): నానో యూరియా వాడకంపై మండల వ్యవసాయ అధికారి నవీన్ శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా వాడడం వల్ల తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. సంప్రదాయ యూరియా అధిక మోతాదులో వాడడం వల్ల కాలుష్యమవుతుందని, నానో యూరియాతో దానిని నియంత్రించవచ్చని అన్నారు. అనంతరం రైతులకు నానో యూరియాను అందించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

చిట్యాల, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన బుర్ర రాజయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబ సభ్యులు చక్రపాణి, దేవేందర్‌ను హోంగార్డుల యూనియన్ నాయకులు, రాష్ట్ర జర్నలిస్ట్ యూనియన్ నాయకులు శుక్రవారం వేర్వేరుగా కలిసి పరామర్శించారు. పరామర్శించిన వారిలో హోంగార్డులు ముత్యాల మొగిలి, బానోతు సీతారాంనాయక్, దేవేందర్ తదితరులు ఉన్నారు.

పవర్ లిఫ్టర్ వంశీకి ఆర్థిక సాయం

వాజేడు, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇప్పగుడెంకు చెందిన అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ మొడెం వంశీకి మహిళా శక్తి నాయకురాళ్లు ఆర్థిక సాయం అందించారు. నార్త్ అమెరికాలో జరిగే పవర్‌లిఫ్టింగ్ పోటీలకు వంశీ ఇటీవల ఎంపిక అవ్వగా ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న ఆదివాసీ మహిళా శక్తి సంఘం నాయకురాళ్లు రూ.పదివేల నగదను ఆయన సోదరుడు నాగరాజుకు అందజేశారు.

ఐదో తరగతి విద్యార్థిని అదృశ్యం

భూపాలపల్లి బస్టాండ్‌లో ప్రత్యక్షం

మరిపెడ, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : మరిపెడ మహాత్మాజ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని బంటు భానుశ్రీ శుక్రవారం ఉదయం స్కూల్ నుంచి అదృశ్యమై మధ్యాహ్నం భూపాలపల్లి బస్టాండ్‌లో ప్రత్యేక్షమైంది. విద్యార్థి మిస్సింగ్‌తో ఆరుగంటల పాటు గురుకుల పాఠశాల సిబ్బంది ఆ బాలిక తల్లి తండ్రులు, బంధువులు టెన్షన్‌కు గురియ్యారు. ప్రిన్సిపాల్ అనిత తెలిపిన వివరాల ప్రకారం భూపాలపల్లి జిల్లా బుద్ధారం గ్రామ శివారు పంబపూర్‌కు చెందిన బంటు రమేశ్-అనూష దంపతుల కుమార్తె భానుశ్రీకి మరిపెడలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల స్కూళ్లో సీటు వచ్చింది. జూన్ చివర్లో ఆమె ఐదవ తరగతిలో అడ్మిట్ అయ్యింది. ఈ రోజు ఉదయం టిఫిన్ చేశాక ఆ విద్యార్థిని సహచర విద్యార్థులతో నేను ఇక్కడ ఉండలేను ఇంటికి వెళ్లిపోతా అని చెప్పి ఈ విషయం ఎవ్వరికి చెప్పొద్దని తెలిపి పారిపోయింది. కొద్ది సేపటికే గుర్తించిన ఆ స్కూల్ సిబ్బంది చుట్టుపక్కల వెతికి, ప్రిన్సిపాల్ అనితకు విద్యార్థిని అదృశ్యమైన విషయం తెలిపారు. ప్రిన్సిపాల్ వెంటనే మరిపెడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం తల్లితండ్రులకు బాలిక పారిపోయిన విషయం తెలిపారు. మరిపెడ సీఐ రాజ్‌కుమార్ ఆదేశంతో ఎస్సై సతీశ్, అదనపు ఎస్సై కోటేశ్వర్‌రావు సీసీ కెమేరాల పుటేజీ ఆధారంగా విద్యార్థిని మరిపెడ బస్టాండ్ వైపు వెళ్లుతుందని గుర్తించి ఆ బాలిక తల్లితండ్రులను అలర్ట్ చేశారు. దీంతో బాలిక తల్లితండ్రులు, బంధువులు భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్ బస్టాండ్‌ల వద్ద బాలిక ఆచూకీ కోసం వేసి చూస్తుండగా భూపాలపల్లి బస్టాండ్‌లో ప్రత్యక్షమైంది. వెంటనే ఆమెను గుర్తించి బంధువులు బైక్‌పై ఇంటికి తీసుకెళ్లారు. బాలిక దొరికిన విషయం గురుకుల సిబ్బందికి, పోలీసులకు చేరవేశారు.

వ్యాధుల నియంత్రణలో భాగస్వాములు కావాలి



డెంగీ దోమల లార్వాను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో గోపాల్‌రావు తదితరులు

ములుగు రూరల్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి): జేడీ మల్లంపల్లి మండలం రామచంద్రాపూర్ గ్రామంలో డెంగీ నిర్ధారణ కావడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాల్‌రావు వెంటనే గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని రాయినిగూడెం వైద్యాధికారిని ఆదేశించారు. శుక్రవారం గ్రామంలో వైద్య ఆరోగ్య శిబిరాన్ని సందర్శించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసి గ్రామంలో ఇంటింటిని సందర్శించి ఇంటి యజమానులకు దోమల లార్వాలను ప్రత్యక్షంగా చూపించారు. జిల్లా కీటక జనిత నియంత్రణ అధికారి చంద్రకాంత్ మాట్లాడారు. ఆశా కార్యకర్తలు ఫీవర్ సర్వే రెగ్యూలర్‌గా చేయాలని ఇంటిని సందర్శించినపుడు నీటిలోని లార్వాలను గుర్తించి తొలగించాలని తెలిపారు. జ్వరంతో బాధపడుతున్న ప్రతి వ్యక్తికి మలేరియా, డెంగ్యూ ఆర్‌డిటి టెస్టులు చేయాలని సిబ్బందికి తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 35 మందికి ఆరోగ్య సేవలు అందించామని, జ్వరంతో బాధపడుతున్న ముగ్గురికి మలేరియా, డెంగ్యూ ఆర్‌డిటి పరీక్షలు చేయగా నెగెటివ్ వచ్చిందని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎహెచ్‌వో దుర్గారావు, సబ్ యూనిట్ ఆఫీసర్ సాంబయ్య, పందికుంట ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ మిడ్లెవల్ ఎల్త్ ప్రొవైడర్ నంద కిషోర్, సూపర్‌వైజర్ దేవేందర్ పాల్గొన్నారు

అంగన్‌వాడీల పోరాటాలకు సిద్ధం కావాలి

గోవిందరావుపేట, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీలు సమస్యల సాధన కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పస్రాలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ములుగు జిల్లా మూడో మహాసభలు జరిగాయి. అంతకు ముందు అంగన్‌వాడీలు జెండాలు చేబూని నినాదాలు చేస్తూ బస్టాండ్ నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన మహాసభలో జయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్‌తోపాటు విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసేందు కోసం నూతన జాతీయ విద్యావిధానం చట్టాన్ని తెచ్చిందని అన్నారు. మహాసభలో ఆశ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.నీలాదేవి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, జిల్లా అధ్యక్షుడు ఎమ్డీ.దావూద్, నాయకులు కొప్పుల రఘుపతి, సోమ మల్లారెడ్డి, గొంది రాజేష్, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాళ్లు కె.సమ్మక్క, రుద్రమదేవి, పద్మారాణి, భాగ్యలక్ష్మి, పార్వతి, సూరమ్మ, సరిత, రమ, రుక్మిణి, ధనలక్ష్మి, మోక్షరాణి, దీప, వెంకటరమణ, విజయలక్ష్మి, మల్లికార్జున, శోభ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి

రేపు సింగరేణి ఆస్పత్రిలో వైద్య శిబిరం

కృష్ణకాలనీ, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్‌లో గల సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. హైదరా బాద్ మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి స్పెషాలిటీ వైద్యులు వస్తున్నారని, సింగరేణి కార్మికులు, వారి కుటుంబీకులు ఎవరైనా పరీక్షలు చేయించు కోవచ్చు నన్నారు. గుండె వైద్య, నరాల వైద్య, జనరల్ ఫిజిషన్, మూత్రపిండాల వ్యాధి, నిర్ధారణ నిపుణులు హాజరవుతారన్నారు. పరీక్షలు చేయించుకునే వారు శని వారం వారివారి పేర్లను ముందుగా నమోదు చేసుకోవాలని జీఎం తెలిపారు.

సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు

చిట్యాల, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రీయ కృషి వికాస్ యోజనలో భాగంగా మండలంలో సబ్సిడీపై పలు రకాల వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు అందించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 వ్యవసాయ సీజన్‌కు గాను 90 బ్యాటరీ స్ప్రేయర్లు, 29 పవర్ స్ప్రేయర్లు, 6 రోటవేటర్లు, 8 కల్టివేటర్లు, 1 సీడ్, ఫర్టిలైజర్ డ్రిల్, 2 బ్రష్ కట్టర్లు, 1 పవర్‌టిల్లర్, 2 స్ట్రా బ్రేలర్‌లు మండలానికి కెటాయించబడినట్లు పేర్కొన్నారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, జనరల్ మహిళా రైతుల దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పట్టా పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్, కుల ధృవీకరణపత్రం, ట్రాక్టర్ పత్రాలు(అవసరమైన రైతులు), పాస్ ఫోటోతో సమీపంలోని రైతువేదికల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సఖీ నిర్వహణకు స్వీకరించిన ఎన్జీఓ దరఖాస్తులు రద్దు

కృష్ణకాలనీ, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా పరిధిలో సఖీ కేంద్రం నిర్వహణకు అనుభవం, అర్హత కలిగిన ప్రభుత్వేతర ఎన్జీవో సంస్థల నుంచి గత ఏడాది స్వీకరించిన దరఖాస్తులను ప్రభుత్వ ఆదేశానుసారం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ ప్రకటనపై ఆధారపడి దరఖాస్తు చేసిన ఏదేని ప్రభుత్వేతర సంస్థలు దరఖాస్తులను ఇకపై పరిగణలోనికి తీసుకోబడవని తెలిపారు. ఈ రద్దు ప్రకటనపై, తదుపరి మార్గదర్శకాలపై ఏదేని స్పష్టతల కోసం కలెక్టరేట్ సముదాయంలోని జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో గానీ, 99481 52061 అనే నెంబర్‌లో గానీ సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

మల్లికార్జునస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి

మొగుళ్లపల్లి, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పిడిసిల్ల గ్రామ శివారులో నిర్మించిన మల్లికార్జునస్వామి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం దేవాలయంలో పెద్దపట్నం కార్యక్రమం జరగగా ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణరావు మాట్లాడుతూ దేవాలయానికి రూ.15లక్షల నిధులతో సీసీరోడ్డు నిర్మిస్తానని అన్నారు. అంతేకాకుండా దశలవారీగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీటీసీ దండ వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుమన్, యాదవ కులస్థులు నాగరాజు పాల్గొన్నారు.

కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా ఓదెలు

మల్హర్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి) : కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన యాషాడపు ఓదెలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తాడిచర్లలో మండల కమిటీని ఇన్‌చార్జి కోడూరు లింగయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగ పోతుగంటి రమేష్, ఉపాధ్యక్షులుగా దేవదానం, సతీష్, కోశాధికారిగా చెన్నూరి సంతోష్‌లను ఎన్నుకున్నారు. జిల్లా బాధ్యుల సహకారంతో మండల కమిటీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. జిల్లా బాధ్యులు రమేష్, మల్లయ్య పాల్గొన్నారు.

జానపద కళాకారుడికి సన్మానం

మల్హర్, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి) : ప్రముఖ సీనియర్ జానపద కళాకారుడు సురేందర్‌ను ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా సన్మానించినట్లు ఉపాధిహామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు రమేష్ శుక్రవారం తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను యావత్ ప్రపంచానికి జానపదాలు చాటుతున్నాయన్నారు. కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవన్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

ఏటూరునాగారం, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామన్నగూడెం గ్రామంలో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో శుక్రవారం సాయంత్రం పోలీసులు దాడి చేసి ఏడుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 2,150 నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై రాజకుమార్ తెలిపిక వివరాల ప్రకారం.. రామన్నగూడెం గ్రామంలోని బండారి సమ్మయ్య అనే వ్యక్తి ఇంట్లో పేకాట జరుగుతోందని పోలీసులకు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందింది. దీనిపై స్పందించిన ఎస్సై రాజకుమార్ వెంటనే తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఈ దాడితో అదే గ్రామానికి చెందిన కందకర్ల రమేష్, తుమ్మల కృష్ణ, ఆకునూరి వెంకటేశ్వర్లు, పల్నాటి పోషాలు, జేజేల నరేష్, బోట కృష్ణ, బండారి సమ్మయ్యలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం, అరెస్టు చేసిన వారిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడిలో ఎస్సైతో పాటు ట్రైనీ ఎస్సైలు నరేష్, రచిత, కానిస్టేబుళ్ల ధృవ, విక్రమ్ పాల్గొన్నారు.

పీఏసీఎస్‌ల్లో అవకతవకలపై విచారణ చేయాలి

కాటారం, ఆగస్టు 22(ఆంధ్రజ్యోతి):కాటారం డివిజన్‌లోని కాటారం, మల్హర్‌రావు, మహాముత్తారం, మహదేవపూర్ మండలాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా జరుగుతున్న యూరియా బస్తాల పంపిణీ, ధాన్యం సేకరణ, రుణమాఫీపై అధికారులు విచారణ జరిపించి అవకతవకలపై చర్యలు తీసుకోవాలని టీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీకకిరణ్, యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ యూరియా బస్తాలను కొందరికే అధికంగా ఇవ్వడంతో పలువురు రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.

పనుల జాతర గ్రామ సభలు ప్రారంభం

మంగపేట, ఆగస్టు 22 (ఆంధ్రజ్యోతి) మండలంలోని 25 గ్రామ పంచాయతీలల్లో పనుల జాతర పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. బోరునర్సాపురం, చెరుపల్లిలలో డీఆర్డీవో శ్రీనివాస్ పనుల జాతర వర్క్‌లో పాల్గొని మేకల షేడ్, గొర్రెల షేడ్‌ల పనులకు పునాదులు తీశారు. అదేవిధంగా అకినేపల్లి- మల్లారంలో మేకల షేడ్ పనులను జాతీయ మిర్చి టాస్క్‌ఫోర్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి వర్క్‌కు పునాదులు తీశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీవో పొదిల శ్రీనివాస్, ఈజీఎస్ ఏపీవో అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

● కన్నాయిగూడెం : మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పనుల జాతర గ్రామ సభలు శుక్రవారం జరిగాయి. ఏటూరు, రాజన్నపేట పంచాయతీల్లో జరిగిన గ్రామ సభలకు మండల ప్రత్యేక అధికారి వెకటనారాయణ, ఎంపీడీఓ సాజీదా బేగం, ఏపీఓ సురేష్ హాజరయ్యారు. క్యాటిల్ షెడ్డు, పౌల్ట్రీ షెడ్డు పనులను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.

● కాటారం :మండలంలోని 24గ్రామపంచాయతీల పరిధిలో శుక్రవా రం పనుల జాతర-2025 కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మండలకేంద్రమైన కాటారం జీపీ ఆవరణలో, కస్తూర్బా బాలికల విద్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, గిరిజన బాలికల గురుకులంలో సోక్ పిట్(ఇంకుడు గుంత)ల నిర్మాణానికి ఎంపీడీవో బాబు, ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య, పీఆర్ డీఈ సాయిలు భూమి పూజ చేశారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...
దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !
పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.
సంప్రదించగలరు : జయశంకర్
Jayashankar Aco - 9985426984,
Bhupalpally SR - 8008795764
Mulugu SR - 9849245045, Eturunagaram
SR - 7673960447 ACM - 9985411664